టాప్ న్యూస్



ముంబై మేయర్‌గా రీతూ తావ్డే

- ఉత్కంఠకు తెర

02

మ్యాన్ హోల్ మూతల చోరీపై

సీఎం మరియం సీరియస్

- పదేళ్ళ జైలు శిక్ష.. 50 లక్షల ఫైన్



02

పాకిస్థాన్‌కు షాకిచ్చిన

అమెరికా

- పీఓకే భారత్‌లో భాగమంటూ మ్యాప్ విడుదల
- భారత్ ను శక్తివంతమైన మిత్రదేశంగా భావిస్తున్న అమెరికా



02



కంది రామచంద్రారెడ్డి

వీకెండ్ అనాలసిస్

## రేవంత్ ట్రాప్ లో బీఆర్ఎస్

తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార–ప్రతి పక్షాల మధ్య వ్యూహాలు, సవాళ్లు, ఆరోపణలు వేగం పుంజుకున్నాయి. రేవంత్ దూకుడు ముందు బీఆర్ఎస్ ఎదురీదుతోంది. సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాలకే కీలకనేతలను పరిమితం చేయడంలో కాంగ్రెస్ సక్సెస్ అయింది. ముఖ్యమంత్రి రేవంత్ దాడిని బీఆర్ఎస్, బీజేపీ ఎదుర్కోలేకపోతున్నాయి. పట్టణ ఓటర్లలో కాంగ్రెస్ వైపు అనుకూలత స్పష్టంగా కనిపిస్తున్నది. పవన్ కల్యాణ్ ప్రచారంతో లబ్ధిపొందాలనుకున్న బీజేపీకి కాంగ్రెస్ ఎదురు దాడితో వ్యూహాత్మకంగా షాకిచ్చింది. కేసీఆర్ ను ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ అటు సీఎం రేవంత్ రెడ్డి, ఇటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరస్పర సవాళ్ళు విసురుకుంటున్నారు. నాడు కవితను ఎజెండా గా చేసినట్లు ఇపుడు కేసీఆర్ కాళేశ్వరం ఎజెండాగా ఎన్నికల ప్రచారాన్ని సీఎం రేవంత్ వ్యూహాత్మక మలుపులు తిప్పారు. రేవంత్ రాజకీయ వ్యూహాల ట్రాప్ లో తాము పడ్డామని బీఆర్ఎస్ నేతలు ఆలస్యంగా గుర్తించారు. దీని ఫలితం 11న జరగనున్న పోలింగ్ పై స్పష్టంగా కనబడనున్నది. మునిసిపల్ జోష్ లో ఉన్న కాంగ్రెస్ తర్వాత పరిషత్ ఎన్నికలను కూడా ముగించేయాలని భావిస్తోంది.

**- తెలంగాణ తాజా రాజకీయాలపై ఏఎన్ఎన్ సీఈవో, సీనియర్ జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**

ఎడిటోరియల్ పేజీ 4లో


Follow: @ANNTELUGU

08-02-2026

# మహా పత్రిక

ANN తెలుగు

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 41 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




### కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- భాజాపాను ఆదరించండి అభివృద్ధి చేస్తాం
- బిజెపి విజయ శంఖరావ ర్యాలీ రోడ్ షోలో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్

02

### 16న మేయర్, చైర్మన్ల ఎన్నిక

విప్ జారీపై ఈసీ కీలక ఉత్తర్వులు

**హైదరాబాద్, మహా :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక తీసుకోవడానికి అవకాశముంది. దీనికి సంబంధించిన సర్క్యూలర్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం జారీచేసింది.

మిగతా 2లో



### మలేషియా పర్యటనలో మోదీకి ఘన స్వాగతం

భారత్ విజయం

మలేషియాకు కూడా విజయమే

వివరాలు 2లో

### రేపటితో ప్రచారానికి తెర

సోమవారంతో మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడుతుండగా, ఆదివారం భూపాలపల్లి, సోమవారం మెదక్ సభల్లో సీఎం పాల్గొంటారు. కేసీఆర్ జిల్లా నుండే ప్రచారానికి సీఎం ఫినిషింగ్ టచ్ ఇవ్వనున్నారు. రాష్ట్రంలో మొత్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 11న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు జరగనుంది.



# హస్తం జోరు

## 100కు పైగా మునిసిపాలిటీల్లో క్లియర్ ఎడ్జ్

రేవంత్ దూకుడుతో క్యాడర్ లో జోష్.. మునిసిపాలిటీల్లోనే మంత్రుల మకాం

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జిలు.. అనేక జిల్లాల్లో ఏకపక్షంగా వాతావరణం

**హైదరాబాద్ - మహా:**

మునిసిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా హస్తం జోరు కనిపిస్తోంది. 116 మునిసిపాలిటీలు, ఏడు కార్పోరేషన్లలో ఎన్నికలు జరుగుతుండగా.. 100కు పైగా మునిసిపాలిటీలలో కాంగ్రెస్ హవా స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూకుడు, జిల్లాలను చుట్టేస్తూ చేస్తున్న ప్రచారం, రాజకీయ వ్యూహాలతో పరిస్థితి పూర్తి అనుకూలంగా మారింది. మంత్రులు, ప్రభుత్వ సలహాదారులకు పార్లమెంట్ ల వారీగా బాధ్యతలు అప్పగించగా, స్థానికంగా మకాం వేసి అభ్యర్థుల ఎంపిక నుండి ప్రచారం దాకా అన్నీ తామై పర్యవేక్షిస్తున్నారు. ఏఐసీసీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు ఉత్తమ్, కొండా సురేఖ, పొన్నం, తుమ్మల, జూపల్లి, సీతక్క, అడ్లూరి, దామోదర, శ్రీహరి, సుదర్శన్ రెడ్డిలు మునిసిపాలిటీలలో గెలుపుకు తమదైన వ్యూహరచన చేస్తూ గెలుపుబాట పట్టిస్తున్నారు. సీఎం వ్యూహాలు, మంత్రుల శ్రమతో అనేక జిల్లాల్లో పరిస్థితులు ఏకపక్షంగా మారాయి. బిజెపి నిజామాబాద్, కరీంనగర్ కార్పోరేషన్ లలో గట్టిపోటీనిస్తుండగా, మిగతా అంతటా కాంగ్రెస్ కు పూర్తి అనుకూల వాతావరణం ఉందని చెబుతున్నారు. కొన్ని డివిజన్లు లేదా వార్డులు ఇతర పార్టీలు గెలవొచ్చేమో గానీ మునిసిపల్ చైర్మన్ పదవులు, మేయర్ పదవులు వంద శాతం స్ట్రైక్ రేట్ తో కైవసం చేసుకోవాలని వ్యూహరచన చేస్తోంది. ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, పెద్దపల్లి, భువనగిరి, మహబూబ్ నగర్, మెదక్, వికారాబాద్, రంగారెడ్డి, మంచిర్యాల, ఆదిలాబాద్, కామారెడ్డి, జగిత్యాల, వరంగల్, మహబూబాబాద్, కొత్తగూడెం ఇలా అనేక జిల్లాల్లో కాంగ్రెస్ కు సానుకూల వాతావరణం కనబడుతోందని నివేదికలు అందుతున్నాయి.

**సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో బీఆర్ఎస్ కు సవాళ్ళు**

సిరిసిల్ల మునిసిపాలిటీపై బీజేపీ కాంగ్రెస్, ఫోకస్ పెట్టగా.. గజ్వేల్ మునిసిపాలిటీపై బిజెపి ఫోకస్ చేసింది. నిజామాబాద్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ గురి పెట్టింది. బీఆర్ఎస్ ప్రముఖుల నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టి విజయబావుటా ఎగరేసేందుకు కాంగ్రెస్ వ్యూహరచన చేస్తుండగా, బీజేపీ కాంగ్రెస్ కు తామే ప్రత్యామ్నాయంగా నిలబడేందుకు.. ఎంపీల నియోజకవర్గాల్లో సంచలనాలు క్రియేట్ చేసేందుకు కష్ట పడుతోంది.

# రాసిపెట్టుకోండి

## ఇంకో ఎనిమిదేళ్ళు మేమే ఉంటాం

ఎవరొస్తారో రండి.. ఏం కుట్రలు చేస్తారో చేస్కోండి

వికారాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి సవాల్

మోదీని చూసి ఓటేస్తే ఇక్కడి బోడీలు పని చేయరు



**వికారాబాద్, మహా :** రాసిపెట్టుకోండి.. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు.. ఇప్పటి నుంచి 8 ఏళ్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది.. కాంగ్రెస్ హయాంలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామనిగుర్తు పెట్టుకోండి అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. శనివారం ప్రజా పాలన – ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి మండలం నారాయణపూర్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం బహిరంగా సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నాయని ఆరోపించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు.

మిగతా 2లో

### భారత్ - అమెరికా ట్రేడ్ డీల్ ఫిక్స్

రైతే రారాజుగా ఒప్పందం

ఇది గ్రేట్ న్యూస్ : ప్రధాని మోదీ హర్షం



02

### కేసీఆర్‌ను అరెస్ట్ చేసే దమ్ము లేకపోతే పదవి నుంచి దిగిపో రేవంత్

సీఎం సవాల్ పై కిషన్ రెడ్డి స్పందన

**హైదరాబాద్, మహా :** మాజీ సీఎం కేసీఆర్ ను అరెస్టు చేసే విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారంటూ శుక్రవారం నిజామాబాద్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై కేంద్ర మంత్రి తీవ్రంగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన కిషన్ రెడ్డి కేసీఆర్ పై చర్యలు తీసుకునే దమ్ము రేవంత్ రెడ్డికి లేదా? అని ప్రశ్నించారు.

మిగతా 2లో



### ఆదిలాబాద్‌లో దుమ్మురేగుతున్న ప్రచారం

మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో భారీ ర్యాలీలు

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం కంది శ్రీనివాసరెడ్డి



**ఆదిలాబాద్, మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసుకుంటూ ప్రజాపాలన అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం 36, 15,16,17,18,19,20వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే ఎల్లప్పుడూ కాలనీ వాసులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. చేతిగుర్తుకు ఓటు వేసి వారిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా రణదివే నగర్ లో భారీ ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం చెప్పినట్టుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల

మిగతా 2లో

### హరీశ్‌రావుకు నిరసన సెగ

డౌన్ డౌన్ అంటూ హోరెత్తిన నినాదాలు

పొట్టుపొట్టు కొట్టుకున్న కార్యకర్తలు

వివరాలు 2లో








## ముంబై మేయర్ గా
# రీతూ తావ్డే
### ఉత్కంఠకు తెర

**ముంబై, మహా:** ముంబై మేయర్ ఎన్నికపై నెలకొన్న సందిగ్ధానికి తెరపడింది. సుదీర్ఘ చర్చల తర్వాత రోజుల తరబడి నెలకొన్న సస్పెన్స్ తొలగిపోయింది. బీజేపీ, శివసేన షిండే పార్టీల మధ్య అవగాహన కుదిరింది. మేయర్ సీటు బీజేపీకి, డిప్యూటీ మేయర్ సీటును శివసేనకు ఇచ్చేటట్లు ఒప్పందం కుదిరింది. మేయర్ అభ్యర్థిగా ఘట్ కోపర్ నుంచి కార్పొరేటర్ గా గెలుపొందిన రీతూ తావ్డేను బీజేపీ తన అభ్యర్థిగా ఎంపిక చేసింది. మూడుసార్లు కార్పొరేటర్‌గా గెలిచిన రీతూ.. బృహన్ ముంబయి కార్పొరేషన్ విద్యా కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. పాతికేళ్లుగా ముంబై మేయర్ సీటులో శివసేన పార్టీ అభ్యర్థే ఉండేవారు. తాజాగా ఇప్పుడు మేయర్ సీటు బీజేపీ దక్కించుకుంది. డిప్యూటీ మేయర్‌గా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘడీ పేరును ప్రతిపాదించింది. రీతూ, సంజయ్‌లు మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు.

# రాసిపెట్టుకోండి





(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని మోదీని చూసి బీజేపీకి ఓటేయాలని తెలంగాణ బీజేపీ నేతలు అంటున్నారు. ఎక్కడైనా పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తామా అని ఎద్దేవా చేశారు. బీజేపీకి ఓటేస్తే ఢిల్లీ నుంచి మోదీ వచ్చి సమస్యలు తీర్చుతారా అని ప్రశ్నించారు. మోదీని చూసి ఓటేస్తే ఇక్కడి బోడీలు పని చేయరని టీ బీజేపీ నేతలను విమర్శించారు.

**గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తాం**

"తెలంగాణ ఉద్యమనాయకుడని చెప్పుకునే కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ మనోడు కాదు. పరాయి వాడు. పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారు. రోజమ్మ చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తాం. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్లను సస్యశ్యామలం చేస్తాం."అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**కేసీఆర్ దొంగచరిత్ర తూడ్చినా పోదు**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కుడా విన్నరని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ చరిత్ర దొంగ పాసు పోర్టులు, దొంగ నోట్లు అని.. ఆయన చరిత్ర తూడ్చినా పోదని అన్నారు. అలాంటి చరిత్రను నేనెందుకు తూడ్చుతానన్నారు. దళితలను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనెలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు.

**బీఆర్ఎస్ బీజేపీ మధ్య మధ్య చీకటి ఒప్పందం**

బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారని, కాంగ్రెస్‌తో పోరాడటం మా వల్ల కాదని, బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయిందని, కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్ నేతలు అడగకుండానే ఓటేసేవారని అన్నారు. సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు. సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, బుయ్యని మధుసూధన్ రెడ్డి, కాలె యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్, చేవెళ్ళ జిల్లాల్లోని మునిపిపాలిటీలను ముందుకు తీసుకువెళ్తామన్నారు.

# పాకిస్థాన్‌కు షాకిచ్చిన అమెరికా
### .. పీఓకే భారత్‌లో భాగమంటూ మ్యాప్ విడుదల
### భారత్ ను శక్తివంతమైన మిత్రదేశంగా భావిస్తున్న అమెరికా

**మహా:** అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం విడుదల చేసిన భారతదేశ అధికారిక మ్యాప్ సంచలనంగా మారింది. గతంలో అమెరికా విడుదల చేసే మ్యాప్‌లలో జమ్మూ కాశ్మీర్ ప్రాంతాన్ని వివాదాస్పద ప్రాంతంగా చూపిస్తూ, 'లైన్ ఆఫ్ కంట్రోల్' వద్ద చుక్కల గీతలు పెట్టేవారు. కానీ తాజా మ్యాప్‌లో పీఓకే పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో ఎలాంటి సరిహద్దు రేఖలు లేకుండా పూర్తిగా భారతదేశంలో భాగంగా చూపించారు. చైనా ఆధీనంలో ఉన్న అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని కూడా భారత భూభాగంలోనే కలిపి చూపారు. భారతదేశం అధికారికంగా ప్రకటించిన భౌగోళిక సరిహద్దులనే అమెరికా తమ మ్యాప్‌లో ధృవీకరించింది.




**పాక్ కు గట్టి సంకేతం**

ట్రంప్ ప్రభుత్వం భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంటోంది. ఈ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా పాకిస్థాన్‌కు ఇది గట్టి సంకేతమని చెబుతున్నారు. పీఓకేపై పాక్ వాదనను అమెరికా పరిగణనలోకి తీసుకోవడం లేదనే విషయం స్పష్టం అయినట్లు పేర్కొంటున్నారు. మరోవైపు అక్సాయ్ చిన్ విషయంలో కూడా అమెరికా భారత్ వైఖరిని సమర్థించి.. చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చింది. భారత్‌పై టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన తర్వాత.. ఇండియాను ఒక శక్తివంతమైన మిత్రదేశంగా గుర్తించడంలో భాగంగానే ఈ మ్యాప్ విడుదలయినట్లు తెలుస్తోంది. మరోవైపు భారత్ కూడా అమెరికా విడుదల చేసిన మ్యాప్‌ను స్వాగతించింది. కశ్మీర్ అనేది భారతదేశంలో విడదీయలేని భాగమని తాము ఎప్పటి నుంచో చెబుతున్న విషయాన్ని అమెరికా ఇప్పుడు గుర్తించిందని అధికారులు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో కూడా ఈ మ్యాప్ వైరల్ అవుతోంది. అయితే ఈ కీలక పరిణామం దక్షిణ ఆసియా రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసే ఛాన్స్ ఉంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఐక్యరాజ్యసమితి వంటి వేదికలపై కశ్మీర్ అంశంలో భారత్ వాదన మరింత బలపడనుంది.



## మ్యాన్ హోల్ మూతల చోరీపై సీఎం మరియం సీరియస్
### పదేళ్ళ జైలు శిక్ష.. 50లక్షల ఫైన్

**మహా :** పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రభుత్వం డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూతల దొంగతనాలను అరికట్టేందుకు సంచలన చట్టాన్ని తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి మరియం నవాజ్ ఈ కొత్త నిబంధనలను ప్రకటిస్తూ, నిందితులకు భారీ జరిమానాలతో పాటు సుదీర్ఘ కాలం జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ఇటీవల లాహోర్‌లోని భాటీ గేట్ సమీపంలో జరిగిన ఒక విషాద ఘటన ఈ చట్టానికి ప్రధాన కారణమైంది. దాతా దర్బార్ వద్ద బహిరంగ డ్రైనేజీలో పడి ఓ మహిళ, ఆమె 10 నెలల పసికందు మృతి చెందారు. సర్గోధాలో కూడా ఒక చిన్నారి మ్యాన్‌హోల్‌లో పడి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. ఈ ఘటనలపై సోషల్ మీడియాలో భారీ ఎత్తున నిరసనలు వ్యక్తమవడంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. గటర్ మూతలను దొంగిలించినా, కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన శిక్షలు తప్పవని సీఎం మరియం నవాజ్ తీవ్ర హెచ్చరికలు చేశారు. మ్యాన్‌హోల్ మూతలను దొంగిలించినా, అమ్మినా లేదా కొనుగోలు చేసినా 1 సంవత్సరం నుండి 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. తెరిచి ఉన్న మ్యాన్‌హోల్ వల్ల ఎవరైనా ప్రాణాలు కోల్పోతే, దానికి కారణమైన వారికి 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 50 లక్షల పాకిస్థానీ రూపాయల భారీ జరిమానా విధిస్తారు.

## మలేషియా పర్యటనలో
# మోదీకి ఘన స్వాగతం
### భారత్ విజయం మలేషియాకు కూడా విజయమే



**మహా:** ప్రపంచ వృద్ధికి భారత్ ఒక విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తోందని, నమ్మకమే దేశానికి 'అతిపెద్ద కరెన్సీ'గా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం మలేషియా చేరుకున్న ఆయన, కౌలాలంపూర్‌లో భారత సంతతిని ఉద్దేశించి ప్రసంగించారు. యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయని, ఇది మన దేశంపై ప్రపంచానికి ఉన్న నమ్మకాన్ని సూచిస్తోందని తెలిపారు. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీకి మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం విమానాశ్రయంలోనే సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు ఒకే కారులో కార్యక్రమ వేదికకు చేరుకోవడం విశేషం. భారత్‌మలేషియా సంబంధాలకు 'ఇంపాక్ట్' అనే పదం మార్గనిర్దేశం చేస్తుందని మోదీ తెలిపారు. భారత్ విజయం మలేషియాకు, ఆసియాకు కూడా విజయమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద భారత సంతతి మలేషియాలో ఉందని, వారు ఇరు దేశాల మధ్య బలమైన వారధిగా నిలుస్తున్నారని మోదీ ప్రశంసించారు. మలేషియాలోని 500కి పైగా పాఠశాలల్లో భారతీయ భాషలను బోధిస్తున్న విషయాన్ని తాను 'మన్ కీ బాత్' కార్యక్రమంలో పంచుకున్నట్లు గుర్తుచేశారు. శతాబ్దాలుగా భారతీయ సంప్రదాయాలను కాపాడుతున్న తీరు అద్భుతమని కొనియాడారు.

### కేసీఆర్‌ను అరెస్ట్ చేసే దమ్ము లేకపోతే
# పదవి నుంచి దిగిపో రేవంత్
### సీఎం సవాల్ పై కిషన్ రెడ్డి స్పందన

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకునే దమ్ము లేనప్పుడు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ను కాపాడేది నేను కాదు స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే అని కిషన్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌పై ఈగ వాలకుండా చూసుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోకుండా ఎవరు అడ్డుకుంటున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి మరీ దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ బుల్లెట్‌పై కేసీఆర్ కూర్చుంటే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూర్చుకున్నాడని ఆరోపించారు. అప్పుడు, ఇప్పుడు ప్రభుత్వాన్ని నడుపుతున్నది ఎంఐఎం పార్టీనే అని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకునే దమ్ము రేవంత్ రెడ్డికి ఉంటే బహిరంగ ప్రకటన చేయాలని సవాల్ విసిరారు. కాళేశ్వరం విచారణలో సగం సగం నివేదికలను ఇచ్చిన రాష్ట్రం కేంద్రంపై నిందలు వేస్తూ కేసీఆర్ ను ఆయన కుటుంబాన్ని రక్షించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. బీజేపీ ఎవరికీ భయపడదని, తప్పు చేసిన వారెవరినీ వదిలి పెట్టిన దాఖలాలు లేవన్నారు. తన ఓటుకు నోటు కేసు విచారణ ముందుకు సాగకుండా అప్పట్లో కేసీఆర్ కాలయాపన చేస్తే ఇప్పుడు ఫఓన్ ట్యాపింగ్, కాళేశ్వరం తదితర కేసులలో విచారణను కావాలని రేవంత్ రెడ్డి సాగదీస్తున్నారని దుయ్యబట్టారు. తప్పంతా తనపైనే పెట్టుకుని ఎదుటివారిపై నిందలు వేయడం రేవంత్ రెడ్డికి వేన్నతో పెట్టిన విద్య అని అన్నారు.

# భారత్ - అమెరికా ట్రేడ్ డీల్ ఫిక్స్
### రైతే రారాజుగా ఒప్పందం
### ఇది గ్రేట్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోదీ హర్షం

**ఢిల్లీ, మహా :** భారత్‌అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. ఈ మేరకు అమెరికా - భారత్ సంయుక్తంగా ఒప్పందాన్ని విడుదల చేశాయి. కేంద్రమంత్రి పీయూశ్ గోయల్ సోషల్ మీడియాలో ఈ మేరకు పోస్టు పెట్టారు. ఈ మధ్యంతర ఒప్పందాన్ని చరిత్రాత్మక విజయంగా అభివర్ణించారు. ఇది భారతీయ ఎగుమతిదారులకు 30ట్రిలియన్ డాలర్ల మార్కెట్ కు దారులు తెరుస్తుందన్నారు. ఎంఎస్ఎంఈలు, రైతులు, మత్స్యకారులకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. ఎగుమతులు పెరగడంతో దేశవ్యాప్తంగా మహిళలు, యువతకు లక్షలాది కొత్త ఉద్యోగావకాశాలు వస్తాయని పేర్కొన్నారు. దుస్తులు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు ఉత్పత్తులు, సేంద్రియ రసాయనాలు, గృహాలంకరణ, చేతివృత్తుల ఉత్పత్తులు, ఎంపిక చేసిన యంత్రాలు వంటి కీలక రంగాలకు లాభదాయకమని చెప్పారు. దేశీయ రైతుల ప్రయోజనాల పరిరక్షణకు మొక్కజొన్న, గోధుమ, బియ్యం, సోయా, సుగంధ ద్రవ్యాలు, ధాన్యాలు, నూనెగింజలు, పౌల్ట్రీ, పాలు, జున్ను, ఇథనాల్, పొగాకుతో పాటు కొన్నిరకాల కూరగాయలు, మాంసం వంటి వ్యవసాయ, పాల ఉత్పత్తులపై సుంకాల విషయంలో అమెరికాకు ఎలాంటి రాయితీలు ఇవ్వలేదని గోయల్ తెలిపారు. భారత ఉత్పత్తులపై సుంకాన్ని 50శాతం నుంచి 18శాతానికి తగ్గించినట్లు భారత్‌అమెరికా ట్రేడ్ డీల్ ఒప్పందం పేర్కొంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసేందుకు భారత్ అంగీకరించిందని అమెరికా తెలిపింది. 500బిలియన్‌డాలర్లు విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని పేర్కొంది. ఈ నిర్ణయం భారత ఎగుమతులకు గణనీయమైన ఊరటగా భావిస్తున్నారు. ఈ ఒప్పందం సుంకాల తగ్గింపు, ఇంధన భాగస్వామ్యాల పునర్వ్యవస్థీకరణ, ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రూపొందించారు. దీని ద్వారా భవిష్యత్తులో కుదిరే విస్తృత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం వైపు చర్చలను వేగవంతం చేయాలని రెండు దేశాలు సంకల్పించినట్టు ఉమ్మడి ప్రకటనలో వెల్లడించాయి. అయితే, పూర్తిస్థాయి ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఇంకా అనేక దశల చర్చలు అవసరమని కూడా స్పష్టం చేశాయి.



**ఇది గ్రేట్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోదీ**

భారత్ - అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స వేదికగా స్పందించారు. ఇది ఇరు దేశాలకు గ్రేట్ న్యూస్ అని మోదీ వెల్లడించారు. ఒప్పందం సాకారం కోసం నిబద్ధతతో కృషి చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌అమెరికా సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్లుతుందని, ఇది 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దీనిద్వారా మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మోదీ ఆకాంక్షించారు.

# ఆదిలాబాద్‌లో దుమ్మురేగుతున్న ప్రచారం
### మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో భారీ ర్యాలీలు
### కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం కంది శ్రీనివాసరెడ్డి



(మొదటిపేజీ తరువాయి)

వరకు ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్ , కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ చేస్తూ సంక్షేమ పాలన అందిస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలలో హామీ ఇచ్చినట్టుగా త్వరలో ప్రతీ మహిళకు 2500 రూపాయలు కూడా అకౌంట్ జమ కానున్నాయన్నారు. ఇంత మంచి ప్రభుత్వాన్ని ఆదరించి ఓట్లతో ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఆదిలాబాద్ మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అందుకే 49 వార్డుల ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సంతోష్ రావు, నాయకులు అడ్డి భోజారెడ్డి, కొండా గంగాధర్, రంగినేని శాంతన్ రావు, దీపక్ రావు, రాజా రెడ్డి, రవీందర్ రెడ్డి ప్రశాంత్, శ్రీలేఖ సర్పంచులు వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రావుత్ అచ్చుత్, ఇందూర్ వామన్ ఉపసర్పంచ్ నిమ్మల గౌతమ్ రెడ్డి గణపతి రెడ్డి, ఎల్టీ భోజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 16న మేయర్, చైర్మన్ల ఎన్నిక
### విప్ జారీపై ఈసీ కీలక ఉత్తర్వులు

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెల 16వ తేదీన కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ కౌన్సిల్ సమావేశాల నిర్వహించి మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించనున్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ తరపున ఎన్నికైన ఏ సభ్యుడైనా సదరు ఎన్నికలో ఆ పార్టీ విప్‌ను ధిక్కరిస్తే, పార్టీచే విప్‌గా నియమించబడిన వ్యక్తి, ఎన్నిక జరిగిన తేదీ నుండి 3 రోజులలోపు సభ్యుని పేరును స్పష్టంగా పేర్కొంటూ జిల్లా కలెక్టర్ ద్వారా గుర్తించబడిన వ్యక్తి రాతపూర్వక నివేదికను పంపించాలి. పార్టీ విప్ నుండి రాతపూర్వక నివేదిక అందిన తర్వాత, కలెక్టర్ ద్వారా గుర్తించబడిన వ్యక్తి సంబంధిత సభ్యునికి ఒక షోకాజ్ నోటీసును జారీ చేసి, అతను/ఆమె పదవిలో కొనసాగడానికి ఎందుకు అనర్హుడిగా ప్రకటించకూడదో వివరణ ఇవ్వాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే, నోటీసు తేదీ నుండి 7 రోజులలోపు తన వాదనను సమర్పించాలని కోరాల్సి ఉంటుంది.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన
# హామీలను అమలు చేయాలి

- **భాజాపాను ఆదరించండి అభివృద్ధి చేస్తాం**
- **బిజెపి విజయ శంఖరావ ర్యాలీ రోడ్ షోలో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్**

**మంచిర్యాల, మహా :** తెలంగాణ రాష్ట్రంలో రెండోదాప జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ డిమాండ్ చేశారు. మంచిర్యాల పట్టణంలో శనివారం లక్ష్మీనారాయణ మందిర్, ముఖరామ్ చౌరస్తా ,అర్చన టెక్ చౌరస్తా ,వెంకటేశ్వర టాకీస్ రోడ్ మీదుగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయ శంఖారావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పాడ్నవిస్, బిజెపి రాష్ట్ర ఎన్ రాంచందర్ రావు, ఉపాధ్యక్షులు రఘునాథ్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర సీఎం మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు పరుగులు పెడుతుందని అన్నారు. తెలంగాణ వృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేల కోట్లా రూపాయల నిధులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా పేద ప్రజల సంక్షేమం, విద్యా , ఆరోగ్యం, ఉపాధి అవకాశాల కొరకు ప్రత్యేక దృష్టి పెట్టారని అందులో భాగంగానే ఆయుష్మాన్ భవ .స్మార్ట్ సిటీల పేరుతో భారత దేశంలోని అన్ని ప్రధాన నగరాల మధ్య రోడ్లు పట్టణ అభివృద్ధికి నిధులు వచ్చాయని పేర్కొన్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. వీరిని గెలిపించడం ద్వారా పట్టణ అభివృద్ధికి నిధుల వరదలు తీసుకువస్తామని వెల్లడించారు. దేశం అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బంధం అందరికీ అర్థమవుతుందని చెప్పారు. ఆ రెండు పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ రోడ్ షో ద్వారా పట్టణంలో బిజెపి శ్రేణులకు జోష్ నింపింది.



## హరీశ్‌రావుకు
# నిరసన సెగ
### డౌన్ డౌన్ అంటూ హోరెత్తిన నినాదాలు
### పొట్టుపొట్టు కొట్టుకున్న కార్యకర్తలు

**గజ్వేల్, మహా :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లోని ముంపు గ్రామాల్లో శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు నిరసన సెగ తగిలింది. హరీశ్ రావు రాకముందే.. ఆర్ అండ్ ఆర్ కాలనీ ముంపు గ్రామాల ప్రజలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా నిరసనకారులు 'హరీశ్‌రావు డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. మరోవైపు బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ప్రతి నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ముంపు గ్రామాల బాధితులు తమ సమస్యలు పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ "హరీష్ రావు గో బ్యాక్" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తమకు రావాల్సిన పరిహారం, మౌలిక సదుపాయాల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల నిరసనతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో అక్కడ ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇది కాస్తా ముదిరి పరస్పరం తోపులాటలు, దాడులకు దారితీసింది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు చెప్పులతో దాడి చేసుకోవడంతో పరిస్థితి అదుపు తప్పింది. రాజకీయ ప్రచార సభ కాస్తా యుద్ధ వాతావరణాన్ని తలపించింది.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

**ఎన్నికల ప్రచారంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతోందని, అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం వారు ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎలక్షన్ ఇన్చార్జ్ విజయ రెడ్డి, టీపీసీసీ సభ్యులు సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి 1వ వార్డు అభ్యర్థి విజయ రాగ్య నాయక్, 2వ వార్డు రాజేశ్వరి మహేష్, 10వ అనిత శ్రీనివాస్ రెడ్డి, 12వ వార్డు అప్పం శ్రీను లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్తుజా పల్లి గ్రామానికీ చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సూదిని రాంరెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, రవికాంత్ గౌడ్, షాబుద్దీన్, హన్మ నాయక్, చేగూరి వెంకటేష్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నిట్ట నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ అనంత రెడ్డి, శ్రీధర్ నాయక్, హీరా సింగ్, స్టాలిన్, పర్వతాలు, వెంకట్ రెడ్డి, కండె సాయి, కాలే శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా :పాపిశెట్టి రాము



**అమనగల్లు, మహా:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని పాపిశెట్టి రాము ఓటర్లను కోరారు. వార్డులో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వార్డులోని పలు కాలనీలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పెద్ద ఎత్తున కాలనీవాసులు ఓటర్లు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాపిశెట్టి రాము మాట్లాడుతూ 5 వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మద్యానికి డబ్బు ప్రలోభాలకు లోను కాకుండా అభివృద్ధి కోసం పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి అండ దండగా నిలిచి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వార్డుకు కావలసిన పనులను గుర్తించి అభివృద్ధి చేస్తామన్నారు. వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మన వార్డును అభివృద్ధి పథకంలో ఉంచుతామన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండండి అభివృద్ధికి బాటలు వేయండి

- ఇబ్రహీంపట్నం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి
- ఎమ్మెల్యే రంగన్న కృషితో ఇబ్రహీంపట్నంలో ఆసుపత్రి నిర్మాణం
- హస్తం మన నేస్తం హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరిన సీతక్క
- మహిళా సంఘాల అభివృద్ధికి నాదే బాధ్యత సీతక్క
- గత ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డ రాష్ట్ర మంత్రి సీతక్క
- మహిళల అభివృద్ధికి సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే రంగారెడ్డి...





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం రోజురోజుకు అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిధులకు నియామకాలకు వెనుకబడి ఉన్నామని, పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం. రాష్ట్ర విభజన జరిగిన నాటికి ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేసిండు. బీఆర్ఎస్ బీజేపీ నాయకులు చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని ముఖ్యమంత్రి పై ప్రభుత్వం పై అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు అబద్దాలను నమ్ముకుని, అస్త్రాలుగా వాడుకొని పూట గడుపుతున్నాయని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి పై చిత్తశుద్ధితో ఉందని, అప్పుల రాష్ట్రంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను మంత్రి సీతక్క కోరారు.

**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి....**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, శాస్త్ర గార్డెన్లో మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 24 వార్డులు ఉన్నాయని, గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని, ప్రజలకు మభ్యపెట్టారే తప్ప వాళ్ల సమస్యల పరిష్కారానికి ఏనాడు ఆలోచన చేయలేదని గత ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజల పార్టీ ప్రజల ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే నాయకత్వం మన రాష్ట్రంలో కొనసాగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ప్రజలకు భరోసాన్ని కల్పించడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఉన్నారని, ఇప్పుడు మున్సిపాలిటీలో కౌన్సిలర్ కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మన వార్డు కాలనీలు ఎంతో అభివృద్ధి చెందుతాయని, వార్డు అభివృద్ధికి మరిన్ని నిధులు రావడం జరుగుతుందని ఆమె ప్రజలకు తెలియజేశారు, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 250 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

**కూని ఆపరేషన్ తో ఆడబిడ్డల ప్రాణాలను బలితీసుకున్నారు...**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో గత పాలకుల నిర్లక్ష్యంతో ఆరుగురు మహిళలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మృతి చెందిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆ ఘటనను గుర్తు చేసుకుంటే చాలా బాధాకరంగా ఉందని, ఇలాంటి పరిస్థితి మరెవ్వరికీ రావద్దు అనే ఆలోచనతో, పేద ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం ఉండేలా, మున్సిపాలిటీ కేంద్రంలో అత్యాధునిక హంగులతో కార్పొరేట్ హాస్పిటల్ దీటుగా ప్రభుత్వ హాస్పిటల్ ను, ప్రజాపాలనలో ఎమ్మెల్యే రంగన్న కృషితో నేడు ఇబ్రహీంపట్నంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కాబోతుందని మంత్రి అన్నారు. ఇప్పటికే కాలనీలలో అండర్ డ్రైనేజ్ సిసి రోడ్లను నిర్మించుకోవడం జరిగిందని, మన పార్టీ అభ్యర్థి కౌన్సిలర్ గా ఉంటే వార్డులో సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుంది. వేరొక పార్టీ అభ్యర్థి కౌన్సిలర్ గా ఉంటే ఆ యొక్క సమస్య అంత తొందరగా సమస్య పరిష్కారం కాదు అని ప్రజలకు తెలియజేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను మీయొక్క అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీట...**

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని, మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి వడ్డీలు ప్రభుత్వం బ్యాంకులకు పడుతుందని గుర్తు చేశారు. మహిళలకు చక్కటి చీరలను అందజేయడం జరిగిందని తెలిపారు. పేదవాడి సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్లతో నెరవేర్చడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్లకు 5లక్షలతో పాటు మహిళా సంఘాల ద్వారా ఇంటి నిర్మాణం కోసం ముందుగానే 2లక్షల వరకు రుణాలను అందించడం జరిగిందని తెలిపారు. కెసిఆర్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, ఉన్న రేషన్ కార్డును తీసేయడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడంతోపాటు, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం కూడా అందించడం జరిగిందని ఆమె తెలిపారు.

**మహిళల అభివృద్ధికి సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే రంగారెడ్డి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలను గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని మహిళల పేరు మీదనే సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన పూర్తి చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఇప్పటికే వందల కోట్లు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇప్పుడు జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఈనెల 11న జరిగే పోలింగ్లో మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జులు, ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరిమిత పెట్టుబడి వ్యవసాయం

# చేయాల్సిన అవసరం ఉంది



**ఆమనగల్లు, మహా:** వ్యవసాయరంగం సంక్షోభంలో ఉన్న ప్రస్తుత పరిస్థితిలో రైతులు పెట్టుబడి లేని లేదా పరిమిత పెట్టుబడి వ్యవసాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాసపల్లి లోని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్సీజీఆర్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ద్వితీయ వార్షిక 'విత్తన పండుగ' రెండో రోజు కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడి భారాన్ని తగ్గిస్తూ ఆదాయాన్ని పెంచుకునేలా వ్యవసాయం ఉండాలన్నారు. అయితే అది అంత సులభం కాదని, 'ప్రకృతి వ్యవసాయం'ను రైతులు ఉద్యమంగా భావించి మళ్ళీ పూర్వ స్థితికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. విద్య, వైద్యం ఖర్చులను ప్రభుత్వం భరించినప్పుడు మాత్రమే వ్యవసాయం పై ఆధారపడ్డ రైతుల జీవితాలు సుభిక్షంగా మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాజారెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయం సంక్షోభం లోకి నెట్టబడిన ప్రస్తుత పరిస్థితిలో ప్రకృతి వ్యవసాయం, దేశీ విత్తనాల సంరక్షణ ఎంతో కీలకమన్నారు. ఈ దిశగా ప్రభుత్వాలు తాగిన వ్యవసాయ విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన పెంచుకోవాలని రైతులను కోరారు. ప్రకృతి వ్యవసాయం అనేది ఒక ఎదురీత లాంటిదని, ఇందులో రైతులతో పాటు వినియోగదారులందరూ భాగస్వాములు కావాలని కరీంనగర్ జిల్లా ముల్కనూర్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ విషయంపై విద్యార్థులకు, యువకులకు ఇప్పటి నుంచే అవగాహన కల్పిస్తే భవిష్యత్తు లో మార్పు సాధ్యం అవుతుందన్నారు. శ్రీ వేణుగోపాల గోశాల కు చెందిన శ్రీ నిర్మల యోగాభారతి మాత మాట్లాడుతూ... వేదాలలో కూడా వ్యవసాయం గురించి ఎన్నో విషయాలు ఉన్నాయని చెప్పారు. వాటిపై అవగాహన పెంచుకోగలిగితే వ్యవసాయం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. రుతు కాలాల ప్రకారం పండించే ఆహారం తీసుకుంటే ఆరోగ్యం మెరుగవ్వడంతో పాటు శ్రేష్టమైన మానవ జాతి నిర్మితమవుతుందన్నారు. జన్యు మార్పిడి విధానాలు ప్రకృతి ఇచ్చిన వాటిని నాశనం చేస్తున్నాయని, ప్రతి పంట రసాయనాలతో విషతుల్యం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వేదాలపై అవగాహన పెంచుకొని వాటిలోని అంశాలను వ్యవసాయ రంగానికి అన్వయించాలని నిర్మలానంద కోరారు. ఈ విత్తన పండుగను సందర్భించిన పలువురు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ను ప్రశంసించారు. అతిథులను నిర్వాహకులు సత్కరించారు.

## క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు

# క్రీడలు దోహదపడతాయి

- సీఎం కప్పను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి
- పాఠశాలలో నిఘా నేత్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ మహా ;** క్రీడాకారులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ పరిధిలో శివరాంపల్లి జడ్ పిహెచ్ ఎస్ హైస్కూల్లో నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 క్రీడలను ఎంఈఓ శంకర్ రాథోడ్, తహసీల్దార్ రాములు ఉపాధ్యాయులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం ప్రారంభించారు. అనంతరం కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాకారులను అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట మండలంలో క్రీడాకారులు ఎందరో ఉన్నారు, వారి ప్రతిభను చాటెందుకు సీఎం కప్ క్రీడ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని క్రీడాకారులను కోరారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో క్రీడాలకు సీఎం రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ప్రారంభం... విద్యార్థుల భద్రత, పారదర్శకత, పర్యవేక్షణను మెరుగుపరచడానికి పాఠశాలల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. శనివారం శివరాంపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భద్రతను పెంపొందించడం, పాఠశాల ఆవరణలో నిరంతర నిఘా ఉంచడానికి సీసీ కెమెరాల పాత్ర కీలకమన్నారు. ప్రతి పాఠశాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. సిసి కెమెరాలను ఉపాధ్యాయులు, నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయం ఖాయం :టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్



**ఆమనగల్లు, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపిస్తాయని టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆమనగల్లు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని చైర్మన్ పీఠాన్ని హస్తగతం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసే నాయకులు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులుగా టికెట్లు కేటాయించి బరిలో ఉన్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజాపాలనకు ప్రజల నుండి మంచి ఆదరణ ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు అధికార పార్టీ వైపు ఉన్నారని, ఆమనగల్లు మున్సిపాలిటీ లోని 15 స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధిస్తుందన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి ఏమి లేదని కెసిఆర్ రాష్టాన్ని అప్పుల ఊబిలో ముంచిందని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో లక్ష ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్, రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఓటు వేసి అధికార పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు జగన్, గుర్రం కేశవులు, మానయ్య, శ్రీనివాస్ రెడ్డి, బాబా, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఇంటర్నల్ చైన్ మెన్ గ్రేడ్ డి పరీక్షలు



**మందమర్రి, మహా :** మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో ఇంటర్నల్ చైన్ మెన్ గ్రేడ్ డి హెడ్ చైన్ మెన్ పదోన్నతులకు శనివారం ప్రాక్టికల్, థియరీ పరీక్షలను ఎస్.ఓ.టు జి.ఎం. జియల్ ప్రసాద్ నిర్వహించారు. ఏరియాలో హెడ్ చైన్ మెన్ డి పోస్టులు 2 కాళీ ఉండగా 4 అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఈరోజు నిర్వహించిన పరీక్షలకు 1 అభ్యర్థి మాత్రమే హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ టీం లో కమిటీ సభ్యులు ఏరియా డీజిఎం సర్వే అధికారి దేశాయ్, (డీజీఎం) పర్సనల్ సిహెచ్ అశోక్, (డీజీఎం) ఐ.ఈ.డి. కిరణ్ కుమార్, డివైఎస్.ఎస్.ఓ. ఏ ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

## మనోరాబాదులో మంచినీటి సమస్య పరిష్కారం

**లింగంపల్లి గ్రామ సర్పంచ్ అమ్మనబోలు సంజీవరెడ్డి**



**రంగారెడ్డి జిల్లా మహా:** లింగంపల్లి అనుబంధ గ్రామం మనోరాబాదులో, గ్రామ సర్పంచ్ మంచినీటి సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభించారు. మంచాల మండలం, లింగంపల్లి గ్రామం అభివృద్ధిలో భాగంగా శనివారం గ్రామానికి అనుబంధ గ్రామం మనోరబాదులో తాగునీటికి, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అమ్మనబోలు సంజీవరెడ్డి, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులతో కలిసి లింగంపల్లిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న, అనిరెడ్డి దివిస్ రెడ్డిని కలిసి మనోరాబాదులో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కోరిన వెంటనే దినేష్ రెడ్డి సానుకూలంగా స్పందించిన ఆయన శనివారం వాటర్ ప్లాంట్ నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో లింగంపల్లి గ్రామ సర్పంచ్ అమ్మనబోలు సంజీవరెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మూడు రోజులపాటు మహాశివరాత్రి మహోత్సవాలు

# గోడపత్రికను ఆవిష్కరణ..



**రాజేంద్రనగర్, మహా ;** రాజేంద్రనగర్ పరిధిలో అనంతగిరి శివాలయంలో శ్రీ ప్రణవ భక్త సమాజము ఆధ్వర్యంలో 14 నుండి 16 వరకు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగబోయే మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాల వాల్ పోస్టర్ (గోడ పత్రిక ) ను శ్రీ ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మోంద్ర నర్సింహా అధ్యక్షతన శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, కోశాధికారి స్తోత్ర భాష్యం హరినాథ్, కార్యదర్శులు కొండమీది హరినాథ్, రావుల గండయ్య, సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్ రావు, ప్రచార కార్యదర్శులు సాబాద విజయ్ కుమార్, మోంద్ర అయిలయ్య, పెంటల సుధాకర్ రెడ్డి, మ్యాడం రాము, చెట్టిగారి నరేందర్, తుల్జగారి శ్రీరాములు, ఎల్. వెంకటేష్, కైల రవీందర్ రెడ్డి, పాత్లావత్ రమేష్ నాయక్, రాజు, యం బాలసుబ్రమణ్యం, యూ శ్రీకాంత్, పవన్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలి



**ఆమనగల్లు, మహా :** మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఆమనగల్లు మున్సిపాలిటీలోని ఆమనగల్లు పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ బలగాలతో శనివారం పోలీసుల కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవగాహన కోసమే పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. శాంతి భద్రతలను కాపాడడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఓటు వజ్రాయుదమని, ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత పశుగర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణ సీఏవో అధికారిని డాక్టర్ సీ.హెచ్. మల్లీశ్వరి**



**మొయినాబాద్ మహా:** ఉచిత పశుగర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వాహణ అధికారిని సీఈవో డాక్టర్ సీ.హెచ్. మల్లీశ్వరి సూచించారు. శనివారం మొయినాబాద్ మండల పరిధిలోని అప్పారెడ్డి గూడ గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశుగర్భకోశ వ్యాధి చికిత్స శిబిరానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణ అధికారిని డాక్టర్ సీ.హెచ్. మల్లీశ్వరి పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీ.హెచ్. మల్లీశ్వరి మాట్లాడుతూ.. రైతులందరూ ఉచిత పశుగర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏదకు వచ్చిన పాడి పశువులకు లింగ నిర్ధారిత వీర్యం ద్వారా కృత్తిమ గర్భాధారణ చేయించుకోవడం వలన 90 శాతానికి పైగా ఆడద్దుడలు జన్మించే అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో పాల దిగుబడి పెరిగి పాడి రైతులకు లాభం చేకూరుతుందన్నారు. మండల పశు వైద్య అధికారులకు డిజిటల్ ఎండోస్కోపిక్, కృతిమ గర్వాదరణ పరికరాలు, గోపాల మిత్రులకు డిజిటల్ థాయింగ్ ఫ్లాస్కు నిర్వహించారు. పాడి రైతులకు ఖనిజలవణ మిశ్రమాలు, కాల్షియం సిరప్ లతో పాటు పశుగర్భకోశ వ్యాధి నివారణ మందులు పంపిణీ చేశారు. అనంతరం శిబిరంలో ఎదకు వచ్చిన పాడి పశువులకు ఏఐ గన్ ద్వారా కృతిమ గర్భాధారణ, ఎదకు రాని పశువులకు చికిత్స అందించి. లేగదూడలు, దుడ్డెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు, పశుగాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ఏవో డాక్టర్ అరుణ శ్రీ, పశు వైద్యాధికారులు డాక్టర్ వెంకట్ యాదవ్, అహ్మద్, దేవిరెడ్డి, జయసుధ, కృష్ణ చైతన్య, శ్రీకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ ఎర్ర గణేష్, మాజీ సర్పంచ్ అంబాజీ రావు, వార్డు సభ్యులు, పశువైద్య సిబ్బంది, పాడి రైతులు, గ్రామస్తుల, తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం..

**చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి..**



**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అంతంగారి నరసింహ తరఫున విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ... కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదని ప్రజల కోసం నిరంతరం పనిచేసే కార్యచరణ గల పార్టీ అని తెలిపారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన మున్సిపల్ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతగా పరిష్కరిస్తుందని ఆయన తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయమని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదేనని ఆయన పిలుపునిచ్చారు. మొయినాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజల కష్టాలు తెలిసి గల్లి గల్లి తిరిగి పనిచేసే నాయకత్వం గల పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయడం అంటే అభివృద్ధికి పారదర్శక పాలనకు ఓటు వేయడమేనని, ప్రజలకు ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేయాలంటే మున్సిపల్ స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య, ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గణేష్ గౌడ్, కిరణ్, బాలకృష్ణ రెడ్డి, కృష్ణ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేష్, యాదయ్య, సుభాష్ చంద్రబోస్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

WEEKEND ANALYSIS వీకెండ్ అనాలసిస్

# రేవంత్ ట్రాప్‌లో బీఆర్ఎస్

తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార–ప్రతిపక్షాల మధ్య వ్యూహాలు, సవాళ్లు, ఆరోపణలు వేగం పుంజుకున్నాయి. రేవంత్ దూకుడు ముందు బీఆర్ఎస్ ఎదురీదుతోంది. సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాలకే కీలకనేతలను పరిమితం చేయడంలో కాంగ్రెస్ సక్సెస్ అయింది. ముఖ్యమంత్రి రేవంత్ దాడిని బీఆర్ఎస్, బీజేపీ ఎదుర్కోలేకపోతున్నాయి. పట్టణ ఓటర్లలో కాంగ్రెస్ వైపు అనుకూలత స్పష్టంగా కనినిస్తున్నది. పవన్ కల్యాణ్ ప్రచారంతో లబ్దిపొందాలనుకున్న బీజేపీకి కాంగ్రెస్ ఎదురుదాడితో వ్యూహాత్మకంగా షాకిచ్చింది. కేసీఆర్ ను ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ అటు సీఎం రేవంత్ రెడ్డి, ఇటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరస్పర సవాళ్ళు విసురుకుంటున్నారు. నాడు కవిత ను లిక్కర్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయలేదని ఎజెండా గా చేసినట్లు ఇపుడు కేసీఆర్ కాళేశ్వరం ఎజెండాగా ఎన్నికల ప్రచారాన్ని సీఎం రేవంత్ వ్యూహాత్మక మలుపులు తిప్పారు. రేవంత్ రాజకీయ వ్యూహాల ట్రాప్ లో తాము పడ్డామని బీఆర్ఎస్ నేతలు ఆలస్యంగా గుర్తించారు. దీని ఫలితం 11న జరగనున్న పోలింగ్ పై స్పష్టంగా కనబడనున్నది. మునిసిపల్ జోష్ లో ఉన్న కాంగ్రెస్ తర్వాత పరిషత్ ఎన్నికలను కూడా ముగించేయాలని భావిస్తోంది.

**- తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలపై ఏఎన్ఎన్ - మహా పత్రిక సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్**



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

రాజకీయాల్లో ఎవరు ముందుంటారో కాదు... ఎవరు సమయాన్ని సరిగ్గా వినియోగించుకుంటారో వారే గెలుస్తారు. మునిసిపల్ ఎన్నికల వేడి రాష్ట్ర రాజకీయ సమీకరణాలను కొత్తగా రాసేస్తోంది. మునిసిపల్ ఎన్నికలు సాధారణంగా పట్టణ సమస్యల చుట్టూ తిరుగుతాయి. కానీ ఈసారి అవి రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే స్థాయికి చేరాయి. గతంలో పట్టణాల్లో బలంగా ఉన్న అన్ని ప్రాంతాల్లో ఎదురీదుతున్న వాతావరణం కనబడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుండీ మొదలైన పరాభవ పరంపర లోక్ సభ, పంచాయతీ ఎన్నికలు, ఉప ఎన్నికల వకు కొనసాగగా, ఇపుడు మునిసిపాలిటీల్లో క్షీణత స్పష్టంగా కనబడుతోంది. ముఖాముఖి పోటీ ఉన్న సౌత్ లో కానీ, ట్రయాంగిల్ ఫైట్ ఉన్న నార్త్ లో కానీ పరిస్థితి ఆశాజనకంగా కనిపించడం లేదు. అధికార కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడంలో బీఆర్ఎస్ పూర్తి తడబాటును ఎదుర్కొంటోంది. అశక్తతతను చాటుకుంటోంది. బీఆర్ఎస్ నాయకత్వం ఎన్నికల మైదానంలో విస్తృతంగా కనిపించకపోవడం కూడా ప్రతికూలంగా మారింది. ముఖ్య నాయకులు సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ ప్రాంతాలకే పరిమితమవడం——పార్టీ రాష్ట్రవ్యాప్త ప్రభావాన్ని కూడా తగ్గించింది.




### రేవంత్ వ్యూహం:
### ప్రత్యర్థుల్ని రక్షణలోకి నెట్టడం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని కేవలం ఓట్ల కోసం కాకుండా రాజకీయ దిశను మార్చే యత్నంగా మలిచారు.కాళేశ్వరం ప్రాజెక్టు, అవినీతి ఆరోపణలు, గత పాలనలో జరిగిన నిర్ణయాలు ఇవి అన్నీ ప్రచారంలో ప్రధాన అజెండాగా మారాయి. నాడు కవిత కేసు రాజకీయాల్లో ఎలాంటి చర్చకు దారి తీసిందో, ఇప్పుడు అదే తరహాలో కేసీఆర్ అంశాన్ని ముందుకు తెచ్చి ఎన్నికల వాతావరణాన్ని రేవంత్ తనకు అనుకూలంగా మలిచారు. "కేసీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ" విసురుతున్న సవాళ్లు——రాజకీయంగా బీఆర్ఎస్‌ను రక్షణలోకి నెట్టాయి. అదే సమయంలో బీజేపీ నాయకత్వంపై ఒత్తిడి పెంచాయి. కాళేశ్వరం ను ఏటీఎం అన్న మీరు.. కేసు అప్పగిస్తే 48గంటల్లో అరెస్ట్ చేస్తామని చెప్పిన మీరు ఆరునెలలైనా ఎందుకు అరెస్ట్ చేయడం లేదంటూ సీఎం రేవంత్ బీజేపీని కార్నర్ చేశారు. బీఆర్ఎస్ నుండి బీజేపీకి సంచులందుతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

### కాంగ్రెస్–బీజేపీ ఒకే రాగమా?

కాంగ్రెస్, బీజేపీ ఒకే స్వరంలో మాట్లాడుతున్నాయి. ఇద్దరూ కేసీఆర్ ను టార్గెట్ చేశారు. గతంలో కేసీఆర్ పాలనలో జరిగిన తప్పులు, చేసిన ఆరోపణల చుట్టూ రెండు పార్టీల నేతలు ప్రసంగాలు దంచుతున్నారు. స్థానిక సమస్యలకంటే రాష్ట్ర రాజకీయాలే కీలకభూమిక పోషిస్తున్నాయి. బీఆర్ఎస్‌పై అవినీతి ఆరోపణలు, గత పాలనపై విమర్శలు అటు కాంగ్రెస్, ఇటు బిజెపి పార్టీల ప్రచారంలో కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ లక్ష్యం అధికారాన్ని బలోపేతం చేసుకోవడం కాగా, బీజేపీ లక్ష్యం ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడం. ఈ ఎన్నికలతో రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా రెండోస్థానంలోకి రావాలని బిజెపి ప్లాన్ చేస్తోంది. ఈ సమీకరణలతో బీఆర్ఎస్ ఒంటరిగా మారిన భావన కలుగుతోంది. మునిసిపల్ ఫలితాలు బీజేపీకి పెద్ద అవకాశమా? లేక కాంగ్రెస్‌కు బలం చేకూర్చే ఫలితమా? అన్నది కీలకం.పవన్ కల్యాణ్ ప్రచారం ద్వారా లాభపడాలనుకున్న బీజేపీకి కాంగ్రెస్ షాకిచ్చింది. గతంలో తెలంగాణను ఉద్దేశించి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను హైలెట్ చేసి వ్యూహాత్మకంగా ఎదురుదాడి చేసింది. దీంతో పవన్ వెనక్కుతగ్గారు. పవన్ తెలంగాణ ప్రచారంలో వెనకడుగు వేయడం బీజేపీ అంచనాలను దెబ్బతీసింది. పోరాటంలో ఒంటరిగా నిలబడితేనే బలం తెలుస్తుంది. ఆధారపడితే ఆత్మవిశ్వాసం కరుగుతుంది.

### పట్టణాల్లో కాంగ్రెస్ పట్టు

పట్టణ ఓటర్ల మనస్తత్వాన్ని కాంగ్రెస్ బాగా అర్థం చేసుకుంది. మునిసిపల్ శాఖ కూడా తనవద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మునిసిపల్ ఎన్నికలపై వ్యూహాత్మకంగా పావులు కదిపి.. తాను విదేశీపర్యటనలో ఉన్న సమయంలో షెడ్యూల్ జారీచేయించి అందరినీ బిజీ చేశారు. పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించి ఊపుమీదున్న కాంగ్రెస్.. ఇపుడు మునిసిపల్ ఎన్నికలలోనూ అదే జోష్ కనిపిస్తోంది. స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగం, ప్రత్యక్ష కమ్యూనికేషన్ వల్ల పట్టణాల్లో కాంగ్రెస్ ప్రభావం పెరిగింది. ఇది భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలకూ కీలక సంకేతంగా మారవచ్చు. మునిసిపల్ ఎన్నికల జోష్‌ను కొనసాగిస్తూ పరిషత్ ఎన్నికలకూ వెళ్లాలని కాంగ్రెస్ ఆలోచిస్తోంది. ఏప్రిల్ లో పరిషత్ ఎన్నికలు ఫినిష్ చేసి.. తర్వాత జీహెచ్ఎంసి ఎన్నికలు కూడా చేపట్టాలని కాంగ్రెస్ వ్యూహంగా కనబడుతోంది. కాంగ్రెస్ వ్యూహాలు, రాజకీయ అడుగులు భవిష్యత్ పై ధీమాను ప్రస్ఫుటం చేస్తున్నాయి.

### ఏపీ రాజకీయాల్లో సెంటిమెంట్ గేమ్

ఆంధ్రప్రదేశ్‌లో భక్తి, ఆలయాలు, ఆచారాల చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి. పార్టీలు ప్రజల విశ్వాసాలను రాజకీయం కోసం వినియోగించడంపై విస్మయం వ్యక్తమవుతోంది. పవిత్ర తిరుమల దేవుడి చుట్టూ వివాదాలు అల్లి బూతు రాజకీయాలకు వేదిక చేయడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోంది. పదేపదే ఈ సున్నిత అంశం చుట్టూ రెండు రాజకీయపార్టీలు రచ్చ చేయడం తో పాలనపై, ప్రజా అంశాలపై, ప్రగతిపై చర్చ జరగడం లేదు. ప్రభుత్వ విజయాలు, ప్రజలను సన్నద్ధం చేయాల్సిన అంశాలు కూడా పక్కదారి పడుతున్నాయి. ఇపుడు రాజకీయాల్లో పక్కదారి పట్టించే రచ్చే ప్రధాన వస్తువుగా మారుతోంది. భక్తి ఆత్మలో ఉండాలి కానీరాజకీయాల్లో కాదు అన్న భావన ప్రజల్లో పెరుగుతోంది. ఏపీలో విభజన తర్వాత మూడో టర్మ్ ప్రభుత్వం కొనసాగుతుండగా, ఈసారైనా.. ప్రజల తీరని కోరికలు పోలవరం, రాజధాని వంటి అంశాలు, యువత ఉపాధికి భరోసానిచ్చే పరిశ్రమల కేంద్రాలు కొలువుదీరి స్థిరపడాల్సిన అవసరముంది. లేకుంటే భవిష్యత్ పై ఆశలన్నీ భ్రమలుగానే మిగులుతాయి.

> **రేవంత్ దూకుడు ముందు బీఆర్ఎస్ ఎదురీదుతోంది. నాడు కవిత ను లిక్కర్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయలేదని ఎజెండా గా చేసినట్లు ఇపుడు కేసీఆర్ ను కాళేశ్వరం కేసులో సీబీఐ ఎందుకు అరెస్ట్ చేయలేదని సీఎం రేవంత్ ప్రశ్నిస్తున్నారు. రేవంత్ రాజకీయ వ్యూహాల ట్రాప్ లో తాము పడ్డామని బీఆర్ఎస్ నేతలు ఆలస్యంగా గుర్తించారు. ఎవరూ ట్రాప్ లో పడొద్దని ఓ ప్రకటన కూడా రిలీజ్ చేశారు.**

> **రాజకీయాల్లో ఎవరు ముందుంటారో కాదు... ఎవరు సమయాన్ని సరిగ్గా వినియోగించుకుంటారో వారే గెలుస్తారు. మునిసిపల్ ఎన్నికల వేడి రాష్ట్ర రాజకీయ సమీకరణాలను కొత్తగా రాసేస్తోంది. మునిసిపల్ ఎన్నికలు సాధారణంగా పట్టణ సమస్యల చుట్టూ తిరుగుతాయి. కానీ ఈసారి అవి రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే స్థాయికి చేరాయి. గతంలో పట్టణాల్లో బలంగా ఉన్న బీఆర్ఎస్ ఇపుడు అన్ని ప్రాంతాల్లో ఎదురీదుతున్న వాతావరణం కనబడుతోంది.**

> **కాంగ్రెస్, బీజేపీ ఒకే స్వరంలో మాట్లాడుతున్నాయి. ఇద్దరూ కేసీఆర్ ను టార్గెట్ చేశారు.బీఆర్ఎస్‌పై అవినీతి ఆరోపణలు, గత పాలనపై విమర్శలు అటు కాంగ్రెస్, ఇటు బిజెపి పార్టీల ప్రచారంలో కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ లక్ష్యం అధికారాన్ని బలోపేతం చేసుకోవడం కాగా, బీజేపీ లక్ష్యం ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడం. ఈ ఎన్నికలతో రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా రెండో స్థానంలోకి రావాలని బిజెపి ప్లాన్ చేస్తోంది.**

> పట్టణ ఓటర్ల మనస్తత్వాన్ని కాంగ్రెస్ బాగా అర్థం చేసుకుంది. మునిసిపల్ శాఖ కూడా తనవద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మునిసిపల్ ఎన్నికలపై వ్యూహాత్మకంగా పావులు కదిపి.. తాను విదేశీపర్యటనలో ఉన్న సమయంలో షెడ్యూల్ జారీచేయించి అందరినీ బిజీ చేశారు. పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించి ఊపుమీదున్న కాంగ్రెస్.. ఇపుడు మునిసిపల్ ఎన్నికలలోనూ అదే జోష్ తో కనిపిస్తోంది. స్వీప్ పై ఫోకస్ చేసింది. స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగం, ప్రత్యక్ష కమ్యూనికేషన్ వల్ల పట్టణాల్లో కాంగ్రెస్ ప్రభావం పెరిగింది.

# వందేళ్ళ త్రివర్ణ పతాకం సాక్షిగా.. మూడు కర్తవ్యాలతో..!

మన కుటుంబాలకు సంబంధించిన వార్షిక బడ్జెట్లో కూడా కాలానుగుణంగా వస్తున్న మార్పులను పరిగణలోకి తీసుకొని మన పిల్లల అవసరాలు, ఆశలు, ఆశయాలు,కలలు, లక్ష్యాలు,భవిష్యత్ ప్రణాళి కలనుగుణంగా దార్శనికత తో ముందుకెళ్తాం. బడ్జెట్ విషయంలో రాష్ట్రంలోనైనా, దేశంలోనైనా అంతే...!"2047 నాటికి వందేళ్ల స్వాతంత్ర భారత్.. అభివృద్ధి భారతమై యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా వుండాలనే సంకల్పంతో.. అతి త్వరలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందన్న ఆశావాదంతో.. మన త్రివర్ణ పతాకం సాక్షిగా.. మూడు కర్తవ్యాలతో.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ 202627 ను లోక్ సభ లో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ సందర్భంగా ఆర్థిక లోటును తగ్గించడానికి, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి ప్రాధాన్యతనిస్తూ.. అధిక మూలధన వ్యయాన్ని బలమైన ఆర్థికవృద్ధిలో సమతౌల్యం చేసే బడ్జెట్ ఇదని ప్రధానమంత్రి మోదీ పేర్కొనగా... ఈ బడ్జెట్ ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న నిజమైన సంక్షోభాల వైపు దృష్టి సారించ లేకపోయిందనీ.. రైతుల ఇబ్బందులు,యువత ఉద్యోగాలు, అంతర్జాతీయంగా మార్కెట్ల పరిణామాలను పరిగణనలోకి తీసుకోలేదనీ.. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఎప్పటిలాగానే కేంద్ర బడ్జెట్ పై వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు, సామాన్య పౌరుల నుంచి భిన్న స్వరాల స్పందనలు బలంగానే బలహీనుల పట్ల వినిపిస్తూనే ఉన్నాయి. అంకెల గారడీలు, రాజకీయ వ్యూహాలు ఎలా ఉన్నా.. మంచీ చెడులను నిరంతరం విశ్లేషించుకుంటూ, అవసరమైన చోట మార్పులను స్వాగతిస్తూ, మన ఆలోచనల ఆచరణలను ఉన్నతంగా మార్చుకుంటూ ముందుకు సాగిపోవాల్సిందే. ముఖ్యంగా ఈ బడ్జెట్లో గత ఏడాదితో పోలిస్తే రక్షణ రంగానికి 15% కేటాయింపులు పెంచడం పట్ల 'ఆపరేషన్ సిందూర్' ప్రాముఖ్యతను గుర్తిస్తూ చైనా, పాకిస్తాన్ వంటి దేశాలకు స్వీట్ వార్నింగ్ గా చెప్పవచ్చు. నవ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలను సమకూర్చుకునే క్రమంలో సైనిక ఆధునికీకరణ అవసరమే. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం "నేషన్ ఫస్ట్" అనే నినాదాన్ని మరోసారి వెల్లడించింది. మనం బలంగా ఉండడం అనేది యుద్ధం చేయడానికా... యుద్ధం ఆపడానికా.. అనేది కాలమే నిర్ణయిస్తుంది. అంతరిక్ష పరిజ్ఞాన పద్ధతో భవిష్యత్తులో ఇస్రో చేసే మానవ సహిత యాత్రలకు, రోదసీ కేంద్ర నిర్మాణానికి అనుకూలంగా పెట్టిన బడ్జెట్ కొంతవరకు మన సాంకేతిక అభివృద్ధిలో భాగమనే చెప్పవచ్చు. వైద్య రంగానికి కృత్రిమ మేధ ను అనువర్తిస్తూ బడ్జెట్ ప్రతిపాదన స్వాగతించదగినదే. కానీ ఈ ప్రపంచాన్ని మార్చగల ఒకే ఒక ఆయుధం విద్య మాత్రమే అన్న నెల్సన్ మండేలా స్ఫూర్తి ఈ బడ్జెట్లో పెద్దగా కనిపించలేదనే చెప్పవచ్చు. స్టెమ్ రంగాల్లో చదువుకునే విద్యార్థినుల దృష్ట్యా జిల్లాకు ఓ వసతిగృహం ప్రకటన "బాలికా విద్యా" ప్రాముఖ్యతను గట్టిగానే సమాజానికి చెప్పింది. బయో ఫార్మా శక్తిగా భారత్ ఎదగాలనే ఆలోచన మంచిదే. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ 'కొంత రాజకీయ చతురతతో' కూడిన బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు అర్థమవుతుంది. జనాకర్షక పథకాల ప్రకటనలకు దూరమైనప్పటికీ.. దీర్ఘకాలిక పురోగతి, ఉత్పాదకత పెంపు పై ప్రత్యేక దృష్టి,తయారీ రంగంలో ఉద్యోగాల సృష్టికి అధిక ప్రాధాన్యం ఈ బడ్జెట్ లో పొందుపరిచారు. మూలధన వ్యయానికి 12.22 లక్షల కోట్లు కేటాయించడం, టాక్స్ ఇయర్ విధానం ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి అమలు వంటివి ఆహ్వానించదగ్గ పరిణామాలే. ప్రపంచంలోని రేర్ ఎర్త్ ఖనిజాల నిల్వలో 8 శాతం భారత్ లో ఉన్నట్లు అంచనా. ఇప్పటివరకూ వీటిని తవ్వి తీసే ప్రాసెసింగ్ మన దగ్గర లేదు. దీనికై బడ్జెట్లో "ప్రత్యేకత" ఉండడం ఓ మంచి పరిణామం. సెమీ కండక్టర్ మిషన్ 2.0, ఎలక్ట్రానిక్స్, హరిత ఇంధనాలు, కర్బనాన్ని భూగర్భంలో నిలువ చేసే పరిజ్ఞానాలకు ప్రాధాన్యత ఇవ్వడం భవిష్యత్తు శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ ను అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశమే. పరిశ్రమలతో విద్య అనుసంధానం "యూనివర్సిటీ టౌన్ షిప్స్ ఆచరణలో ఎంత మాత్రం రాణిస్తుందో వేచి చూడాల్సిందే. దివ్యాంగజన్ కౌశల్ యోజన.. కృత్రిమ మేధ సాయంతో కృత్రిమ అవయవాల తయారీని ప్రోత్సహించడం మానవీయ కోణమే. భారత్ నుంచి అంతర్జాతీయంగా డేటా సెంటర్ సర్వీసులను అందించే విదేశీ సంస్థలకు 20 ఏళ్ల పాటు పన్ను విరామం ప్రకటించడంలో భిన్న స్వరాల కార్పొరేట్ రాజకీయ వ్యూహాల మిశ్రమ స్పందనలు వినిపిస్తున్నాయి. "ఛాంపియన్ ఎస్ ఎం ఎస్ ఎం ఈ" ల కోసం ప్రత్యేక కార్యచరణ ప్రవేశపెట్టడం.. కొంతమేరకు సూక్ష్మ, మధ్య, చిన్న తరగతి పరిశ్రమలకు ఊతమనే చెప్పవచ్చు. వ్యవసాయం, చేపల పెంపకం, పాడి పరిశ్రమల రాయితీలు.. భారత్ విస్తార్, రసాయనాలు, క్యాపిటల్ గూడ్స్, జౌళి,క్రీడా సాధనాల ముడిపదార్థాల వంటి రంగాల్లో బడ్జెట్ కేటాయింపు పర్వాలేదనిపించింది. స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్ళను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం కోసం "షీ మార్ట్"ల ఏర్పాటు అభినందనీయం.

ఇక ఉమ్మడి తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే ఆంధ్రప్రదేశ్ పై కొంత మిత్ర స్ఫూర్తి ప్రదర్శించారు. తెలంగాణ రైజింగ్2047 పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక మార్పులకు సంబంధించి ఎన్నో వినతి పత్రాలు కేంద్ర మంత్రులకు ఇచ్చినప్పటికీ.. కేంద్రం మాత్రం బడ్జెట్లో.. రాజకీయ కోణంలో మొండిచేయి చూపింది. మూసీ పునరుజ్జీవం ,రీజినల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ, రేర్ ఎర్త్ ఖనిజాలు ఉత్పత్తికి సంబంధించిన ఎన్నో అంశాల్లో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. హైదరాబాద్ నుంచి మూడు హై స్పీడ్ రైలు కారిడార్లు, భారతీయ వస్త్ర పరిశ్రమకు చేయూతనివ్వడం వల్ల వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్కుకు సంబంధించిన అంశాలు మాత్రమే తెలంగాణ ప్రజలకు ఊరటనిచ్చే అంశం. ఏదేమైనప్పటికీ తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వంలో 8 మంది లోక్ సభ సభ్యులు వున్నందున తెలంగాణ రాష్ట్ర సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని మాత్రం చెప్పవచ్చు.

దశాబ్ద కాలంగా మన దేశంలోనే కాక..ప్రపంచంలో సైతం మోడీ నాయకత్వ ప్రతిభా చిహ్నాలు బలంగానే కనిపిస్తున్నాయి. అందుకే వరుసగా మూడోసారి.. మనదేశంలో మెజారిటీ ప్రజలు ఆయనకే పట్టం కట్టారు. ట్రంప్ సుంకాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక ధోరణులు, ఆధిపత్య అగ్ర రాజ్యాల యుద్ధాల కవ్వింపు చర్యలు,పర్యావరణంలో కాలుష్య పెను మార్పుల వంటివి దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం "స్వదేశీ" మంత్రంతో.. అభివృద్ధికి ఊతమిస్తూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే క్రమంలో..ప్రగతి పథంలో అందర్నీ కలుపుకొని వెళ్లడం అనే మూడు కర్తవ్యాలతో 2047 లక్ష్యంగా ముందుకు వెళ్లడం ఆహ్వానించదగ్గ పరిణామం అయినప్పటికీ... ఆచరణలో అదే నిబద్ధత, అంకిత భావం రాజకీయాలకు, కుల మత ప్రాంత అంతరాలకు అతీతంగా ఉండాలనీ ఆశిస్తూ.. వీలైనంత త్వరలోనే అభివృద్ధి భారతంలో మనమంతా జనగణమన పాడుదామని ఆకాంక్షిద్దాం.

**- ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

> **అంకెల గారడీలు, రాజకీయ వ్యూహాలు ఎలా ఉన్నా.. మంచీ చెడులను నిరంతరం విశ్లేషించుకుంటూ, అవసరమైన చోట మార్పులను స్వాగతిస్తూ, మన ఆలోచనల ఆచరణలను ఉన్నతంగా మార్చుకుంటూ ముందుకు సాగిపోవాల్సిందే. ముఖ్యంగా ఈ బడ్జెట్లో గత ఏడాదితో పోలిస్తే రక్షణ రంగానికి 15% కేటాయింపులు పెంచడం పట్ల 'ఆపరేషన్ సిందూర్' ప్రాముఖ్యతను గుర్తిస్తూ చైనా, పాకిస్తాన్ వంటి దేశాలకు స్వీట్ వార్నింగ్ గా చెప్పవచ్చు.**

> **తెలంగాణ రైజింగ్-2047 పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక మార్పులకు సంబంధించి ఎన్నో వినతి పత్రాలు కేంద్ర మంత్రులకు ఇచ్చినప్పటికీ.. కేంద్రం మాత్రం బడ్జెట్లో.. రాజకీయ కోణంలో మొండిచేయి చూపింది. మూసీ పునరుజ్జీవం ,రీజినల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ,రేర్ ఎర్త్ ఖనిజాలు ఉత్పత్తికి సంబంధించిన ఎన్నో అంశాల్లో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదు.**

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp:
74369 39999

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
# అభివృద్ధికి దోహద పడండి



**మున్సిపల్ ఎన్నికల పార్లమెంట్ ఇంచార్జి సుదర్శన్ రెడ్డి**

**ఆదిలాబాద్ మహా :** తెలంగాణ సర్కార్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతీ వర్గానికి చేరువైందని మున్సిపల్ ఎన్నికల పార్లమెంట్ ఇంచార్జి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇక్కడ ఆసుపత్రులు నిర్మించిందన్నారు. పేదలను ఎన్నో విధాలుగా ఆదుకుందన్నారు. అదే రీతిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించి ఆదిలాబాద్ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, జిల్లా పరిశీలకులు ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి,మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఆత్మ చైర్మన్ సంతోష్ రావు,నాయకులు అడ్డి భోజారెడ్డి, ముడుపు దామోదర్ రెడ్డి, గోక గణేష్ రెడ్డి ,అల్లూరి సంజీవ్ రెడ్డి , గండ్రత్ సుజాత, సాజిద్ ఖాన్, బోరంచు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కోసం భారీ బందోబస్తు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ హన్మకొండ మహా;**పగడ్బందీ ఏర్పాట్ల నడుమ మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ 11వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయం లో అధికారులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యల పై సంబంధిత పోలీస్ అధికారుల వివరణ ఇచ్చారు. ఈ సమావేశం లో ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజున చేపట్టిన పోలీస్ బందోబస్తు వివరాలను కూడా పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను అక్రమ మద్యం మద్యం కట్టడి చేయడంతో పాటు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అందించే తాయిలాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాలని, ఎవరైనా, ఎక్కడైనా ఓటర్లను భయబ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ బ్యాలెట్ పత్రాల పంపిణీ, ఎన్నికల రోజు, చివరగా కౌంటింగ్ రోజున పెద్ద ఎత్తున బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, సంబంధిత ఉన్నతాధికారులు ఎన్నికల నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సీపీ తెలిపారు. ఈ సమావేశం డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్రనాయక్, కవిత, ఏ.ఎస్పీలు శుభం, చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## రెండవ దశ ప్రయోగ పరీక్షలు ప్రారంభం

**వరంగల్ మహా;**ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో రెండవ దశ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు శనివారం జిల్లా వ్యాప్తంగా 25 కేంద్రాల్లో జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు రెండు పూటలా నిర్వహించబడ్డాయి. ఉదయం 9 గం నుండి 12 గం వరకు, మధ్యాహ్నం 2 నుండి 5 గం ల వరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించబడ్డాయి. సీసీ కెమెరాల నిఘాలో బోర్డు నిబంధనల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం జనరల్ మొత్తం 585 విద్యార్థులకు గాను 565 హాజరు కాగా 20 గైర్హాజరయ్యారని ఒకేషనల్ మొత్తం 290 విద్యార్థులకు గాను 199 హాజరు కాగా 8 గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జనరల్ మొత్తం 420 విద్యార్థులకు గాను 401 హాజరు కాగా 19 గైర్హాజరయ్యారు. ఒకేషనల్ మొత్తం 314 విద్యార్థులకు గాను 305 హాజరు కాగా 9 గైర్హాజరయ్యారు.

# ముఖ్యమంత్రి కప్ 2026లో మెరిసిన సింగరేణీ పాఠశాల విద్యార్థులు

- నియోజకవర్గ స్థాయిలో 6 పథకాలు కైవసం
- క్రీడ విజేతలకు పీఎం, హెచ్ఎం లు ప్రశంసలు



**మందమర్రి, మహా :** శనివారం చెన్నూరు కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్యమంత్రి కప్ 2026 సంవత్సరంలో క్రీడలలో సింగరేణీ పాఠశాల విద్యార్థులు 6 పథకాలు కైవసం చేసుకొని పాఠశాల సత్తా చాటారు. 7 ఫిబ్రవరి న ముఖ్యమంత్రి కప్ 2026 కు చెందిన అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి క్రీడాలను చెన్నూరులోని మినీ స్టేడియంలో నిర్వహించారు. కాగా ఈ పోటీలలో మందమర్రి సింగరేణీ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరచి ఆరు పథకాలు గెలుచుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, సింగరేణి పాఠశాల కరస్పాండెంట్, డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్ లు క్రీడాకారులకు ప్రశంసలు కురిపించారు. విద్యార్థులు సింగరేణీ హైస్కూల్ విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. పి సంజయ్ కిడ్స్ జావెలిన్ త్రో ఈవెంట్లో బంగారు పతకం, ఋషికేశ్ (తరగతి 8బి) 60 మీటర్ల దూరం దాటి లాంగ్ జంప్లో బంగారు పతకం, పి అభినయ శ్రీ (తరగతి 8ఎ) కిడ్స్ జావెలిన్ త్రోలో వెండి పతకం, జాహ్నవి (తరగతి 8బి) ఫుట్బాల్ ఈవెంట్లో బంగారు పతకం, ఎస్ హరిచరణ్ (తరగతి 8ఎ) షాట్ పుట్లో వెండి పతకం, చంద్రశేఖర్ (తరగతి 9బి) జావెలిన్ త్రోలో వెండి పతకం సాధించారు. ఈ విజేతలందరికీ వారి అంకితభావం, కఠోర శ్రమ ఫలితంగా పథకాలను కైవసం చేసుకున్నారని వారు ప్రశంసలు కురిపించారు.

# అభివృద్ధి చేస్తున్న బిజెపికి ఓటు వేయండి

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**హన్మకొండ మహా;**రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పరకాల పట్టణంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు బిజెపి అభ్యర్థులతో కలిసి వాడవాడలా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం పరకాల నియోజకవర్గం లోని 15వ వార్డులో నిర్వహించిన ప్రచార కార్యక్రమాలలో పరకాల నియోజకవర్గ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించడంలో బిజెపి పార్టీ ముందుంటుందని వారికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు అమలు కాక ప్రజలు మోసపోయారని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, మౌలిక వసతుల లోపం వంటి సమస్యలు మరింత ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిని ప్రజలు ఆలోచించాలని సూచించారు.భారతీయ జనతా పార్టీ మాత్రమే పారదర్శక పాలనకు కట్టుబడి ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తుందని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా అభివృద్ధికి నాంది పలుకు తున్నాయని అందుచేత మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి నిజమైన అభివృద్ధిలో ప్రజలు పాలు పంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సంతోష్, మండల అధ్యక్షుడు గాజుల నిరంజన్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ మహా;** రాబోయే వేసవి కాలంలో జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని గ్రామాల్లో వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు సంబంధించి మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో కలెక్టర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గాయత్రి, ఈఈ రామాంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్లతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరాకు సంబంధించి రూపొందించాల్సిన యాక్షన్ ప్లాన్ పై సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరంలో తాగునీటి సమస్యలు ఎదురైన గ్రామాలు, వాటికి తీసుకున్న పునరుద్ధరణ చర్యలు, జిల్లాకు అవసరమైన నీటి సామర్థ్యం, నీటి వనరుల స్థితిగతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, తాగునీటి సరఫరాకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర నివేదికను మిషన్ భగీరథ ఈఈలు, జిల్లా పంచాయతీ అధికారి త్వరితగతిన అందజేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు ప్రతి ఇంటికి తాగునీరు అందుతున్నదా లేదా అన్నది క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలని ఎంపీడీవోలు, ఎంపీవోలను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు.జిల్లాలోని గ్రామపంచాయతీలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్డిఓ మేన శ్రీను, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మిషన్ భగీరథ డిఈలు, ఏఈలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ మహా;**వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## మల వ్యర్థాలు బహిరంగంగా డంప్ చేస్తే క్రిమినల్ కేసులు



**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వరంగల్ మహా;**నగరంలో మల వ్యర్థాలు బహిరంగంగా డంప్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో వివిధ విభాగాల అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఆస్కి ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని సమర్ధవంతం గా నిర్వహించుటకు కమిషనర్ తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ ల వారిగా చెత్త తరలింపు వాహనాల మరమత్తుల సమాచారాన్ని అడిగి తెలుసుకొని స్వచ్ఛ ఆటో లు రోబో వాహనాల రిపేర్ల ను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. నిరంతరం వాహనాల రిపేర్లకు గురవుతున్నాయని అందుకు గల ప్రధాన కారణాలను అధికారులు విశ్లేషించాలన్నారు. ఐసిసిసి లో చెత్త తరలింపు వాహనాల సంబంధ అప్ ను ఎప్పటికపుడు అప్డేట్ చేయాలని (నవీకరించాలని),ఇంజనీరింగ్, శానిటేషన్ ఉన్నతాధికారులు సానిటరీ ఇన్స్పెక్టర్ లతో ప్రతి సోమవారం సమావేశం ఏర్పాటు చేసుకొని వాహన మరమ్మత్తుల పై చర్చించి వేగం గా మరమత్తులు పూర్తి చేయాలని, పోతన ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో చెత్త ను వేసే, తీసుకెళ్లే వాహనాల నిరీక్షణ (వెయిటింగ్) సమయం తగ్గించేలా చూడాలని, అక్రమంగా మల వ్యర్థాలను బయట డంప్ చేసే సెప్టిక్ ట్యాంక్ వాహన యజమానుల లపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యం గా సెలవు రోజుల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించి రెడ్ హ్యాండ్ గా పట్టుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చూడాలని కమిషనర్ సూచించారు.ఆస్కి తరపున ఫిబ్రవరి నుండి మార్చి వరకు స్లడ్జింగ్,డీ స్లడ్జింగ్ ప్రక్రియ పై ఆస్కీ వాలంటీర్ లు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఇందుకోసం అధికారులు సమన్వయం తో పనిచేయాలని, నగరం లోని వివిధ కాలనీ అసోసియేషన్ లు పాఠశాలలు విద్య సంస్థల లలో అవగాహన కలిగిస్తారని, ప్రతి రోజు ఎఫ్ ఎస్ టి పి కి కనీసం 70 80 ట్యాంకర్ల మల వ్యర్థాలు చేరుకోవాలని, ఎఫ్ ఎస్ టి పి లో మల వ్యర్థాలు డంప్ అయ్యాక మాazత్రమే సెప్టిక్ ట్యాంకర్ యాజమాన్యాలకు చెల్లింపులు జరిగేలా చూడడం ద్వారా అక్రమ మల వ్యర్థాల డంపింగ్ నివారించబడుతుందని, ఇందుకోసం శానిటేషన్ అధికారులు పూర్తి సహకారం అందించాలని, అపార్ట్మెంట్ అసోసియేషన్ వారితో సమావేశాలు నిర్వహించి సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై అవగాహన కలిగించాలని, 3 సం.లు నిండిన సెప్టిక్ ట్యాంక్ ల క్లీనింగ్ లక్ష్యం గా రాబోవు రెండు నెలలు అవిశ్రాంతంగా పని చేయాలని, షెడ్యూల్ డీ స్లడ్జింగ్ లో భాగంగా దీర్ఘ కాలం సెప్టిక్ ట్యాంక్ క్లీన్ కాకపోతే అట్టి మకిలి (మల) జలం లీకేజీ వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతాయని తద్వారా స్థానికులకు అనేక రకాల అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని,సెప్టిక్ ట్యాంక్ లను శుభ్రం చేయడానికి ప్రభుత్వ సంస్థలు పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆస్కీ వాలంటీర్ లకు డివిజన్ లను కేటాయించి డీ స్లడ్జింగ్ జరిగేలా చూడాలని నూతన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (ఎస్ డబ్ల్యూ ఎం)విధి విధానాల పై జవాన్ లకు అవగాహన కలిగించాలని, నగరం లో తయారైన కంపోస్ట్ ఎరువును రైతులకు విక్రయించేలా చర్యలు చేపట్టాలని ఇందుకోసం క్యూ ఆర్ కోడ్ తో కూడిన నెంబర్ ను ఏర్పాటు చేసి విక్రయాలు జరపాలని నగరం లోని వివిధ పార్క్ లలో కంపోస్ట్ ఎరువు విక్రయానికి స్టాల్ లు ఏర్పాటు చేసి వాచ్ మెన్ ద్వారా అమ్మకాలు సాగించాలని, తద్వారా వచ్చిన ఆదాయాన్ని ట్రెజరీ లో జమ చేయాలన్నారు.

## విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**బెల్లంపల్లి, మహా:** సంక్షేమ వసతిగృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల షెడ్యూల్డ్ కులాల సమీకృత బాలికల వసతి గృహంలో అస్వస్థతకు గురై మండల కేంద్రంలోని ప్రభుత్వ కెమికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించారు. అనంతరం వసతి గృహ భవనాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి సందర్శించి వసతి గృహ వార్డులు, వంటశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. శుక్రవారం రాత్రి భోజనం అనంతరం 16 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడంతో తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించడం జరిగిందని, వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థినులు పూర్తిగా కోలుకున్నారని, శనివారం సాయంత్రం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేస్తారని తెలిపారు. ఈ చర్య పై వసతి గృహ సంక్షేమ అధికారి సుజాత కు షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగిందని, వివరణ అనంతరం తదుపరి చర్యలుతీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటెయ్యండి.. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి..

**ఇంటింటి ప్రచారంలో – చల్లా జ్యోతి**



**మహా పరకాల:**పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ 17వ, 18వ వార్డుల అభ్యర్థులు రేగూరి కరుణ విజయపాల్ రెడ్డి, శనిగరం రజనీ నవీన్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి శ్రీమతి చల్లా జ్యోతి పాల్గొని స్థానిక ప్రజలను కలిశారు. బీఆర్ఎస్ పాలనలో పరకాల పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.పట్టణ భవిష్యత్తు, మౌలిక వసతుల అభివృద్ధి బీఆర్ఎస్తోనే సాధ్యమని పేర్కొన్న ఆమె, మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్లంపల్లి బల్దియా పై బిఆర్ఎస్ నజర్



**బెల్లంపల్లి, మహ;** బెల్లంపల్లి బల్దియాలో మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికలు రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి.ఈసారి ఎలాగైనా ఎల్లంపల్లి బల్దియా పై పీఠంపై జెండా ఎగురవేయాలని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్,బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలో సై అంటే సై అంటూ ప్రచారంతో హోరెత్తిస్తున్నారు ప్రచారంలో భాగంగా ఇరువురు పట్టణంలోని పలువార్డులలో నిత్యం పర్యటిస్తు ప్రచారం కొనసాగిస్తున్నారు. అయితే ప్రచారంలో అధికార కాంగ్రెస్ పార్టీ కంటే బిఆర్ఎస్ పార్టీ దూకుడుగా ముందుకెళ్తూ తనదైన శైలితో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నడిపిస్తున్నారు. నామినేషన్ల కంటే ముందు నుండే మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పార్టీ శ్రేణుల ను సమన్వయం చేస్తూ ఎక్కడా అసంతృప్తి లేకుండా అభ్యర్థులను ఎంపిక చేసి ప్రచారంలో తనదైన ఒరవడిని సృష్టించుకుంటూ పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీలో బెల్లంపల్లి పట్టణంలో ఎప్పట్లాగానే అసంతృప్తి ధిక్కారస్వరం కారణంగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు సమన్వయం లేకపోవడం అందుకు తోడుగా స్థానిక ఎమ్మెల్యే సైతం చొరవ చూపకపోవడం కారణంగా పార్టీ ప్రచారంలో కాస్త వెనుకబడింది. కాంగ్రెస్ పార్టీనాయకులు నామినేషన్ల పర్వం నుండే అసంతృప్తిని వ్యక్తం చేస్తుండడంతో కార్యకర్తలకు నాయకులకు సమన్వయం లేక వెనుకబడి పోయారు. అయితే స్థానిక ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసే క్రమంలో ముఖ్య నాయకులతో పాటు పార్టీ శ్రేణులను కార్యకర్తలను సమన్వయపరిచి ఎంపిక చేయలేదని ధిక్కారస్వరాన్ని ఆ పార్టీ నాయకులు వినిపించిన కారణంతో పాటు ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో సీనియర్లను ముఖ్య నాయకులు ఎమ్మెల్యే పరిగణలోకి తీసుకోక ఏకపక్షంగా వ్యవహరించిన తీరు ఆ పార్టీ విభేదాలకు కారణమని చెప్పవచ్చు.దీంతో ప్రధాన ప్రతిపక్షమైన టిఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో కచ్చితంగా మెజార్టీ స్థానాలలో గెలుచుకునేలా వ్యూహరచనతో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ పర్యాయం జరుగుతున్న ఎన్నికలలో బల్దియా పీఠంపై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ధీమాతో ఉంది.ఈవిషయంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీని విజయం వైపు నడిపించేలా ఏ మేరకు శ్రమిస్తారో జరుగుతున్న ఎన్నికలు తేల్చనున్నాయి.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ మహా;**సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28 తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజినల్) ను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలన్నారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, ముఖ్యంగా అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

# లక్షట్టి పేటలో బీ.ఎస్.పి. విస్తృత ప్రచారం



**మంచిర్యాల, మహా :** లక్షట్టి పేట మునిసిపాలిటీలో బహుజన సమాజ్ పార్టీ (బీ.ఎస్.పి.) నాయకులు శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార సభకు మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, ఇంచార్జి నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్షెట్టిపేట మున్సిపాలిటీలో బహుజనులకు అండగా నిలిచేందుకు బహుజన సమాజ్ పార్టీ 13వ వార్డు కౌన్సిలర్ గా రామిళ్ళ మురళి అభ్యర్థిగా నియమించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఏనుగు గుర్తుపై ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థించారు.

## ఆహార భద్రతా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా ఆహార భద్రత శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలనిజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి వాసురామ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి ఆహార భద్రత శాఖ అధికారులు ఆహార నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని తెలిపారు. ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వివిధ యాజమాన్యాల కింద కొనసాగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరీక్షించాలని ఆయన ఆదేశించారు. ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థలలో కలిగి ఉన్న ఆహారం కాల పరిమితి, నాణ్యత పరీక్షించాలని కోరారు. సంబంధిత సంస్థలు కలిగి ఉన్న ధ్రువపత్రాలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, సరైన పత్రాలు లేని సంస్థలపై చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు శుభ్రత ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలని, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం నమూనాలను సేకరించి పరీక్షించాలని పేర్కొన్నారు. ఆహార సంస్థలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ లను పరిశీలించి కాలపరిమితి ముగిసిన వాటి వివరాలతో సంబంధిత మున్సిపాలిటీ, జిల్లా పంచాయతీ శాఖ కార్యాలయానికి నివేదిక అందించాలని తెలిపారు. కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని స్పష్టం చేశారు.ఆహార పదార్థాల నాణ్యత సంబంధించిన ఫిర్యాదుల కొరకు 7981904028 నంబర్ లో సంప్రదించవచ్చని, ఆన్ లైన్ లో https://foscos.fssai.gov.in వెబ్ సైట్ లో సంబంధిత వివరాలతో పాటు ఫోటో అప్ లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆహారం నాణ్యత, ట్రేడ్ లైసెన్స్ లపై ఫిర్యాదు చేయాలనుకునే వారు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఫుడ్ సేఫ్టీ విభాగంలో రాతపూర్వకంగా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే ప్రగతి

**మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మంత్రి వివేక్**

**క్యాతన్ పల్లి, మహా :** తెలంగాణ రాష్ట్రంలో రెండవ దఫా జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద వాక్యానించారు. శనివారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో 6,7,12 వార్డులలో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శుక్రవారం మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. సింగరేణి ఆస్తులను అప్పల ఉబిలోకి నెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. గత భారత రాష్ట్ర సమితి కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో పాల్గొన పోవడంతో కొత్త బొగ్గు బావులు రాలేదని వెల్లడించారు. తద్వారా సంస్థలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గాయని వివరించారు. సింగరేణి నిధులను సిరిసిల్ల, సిద్దిపేటకు తరలించి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని దోచుకున్న సంపాదనతో కెసిఆర్ ఫ్యామిలీ ఆస్తుల పంచాయతీ నడుస్తుందని అన్నారు. ఆస్తుల కొరకు అన్న, చెల్లెలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ వార్తలకు ఎక్కుతున్నారని స్పష్టం చేశారు.





## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**వరంగల్ మహా;**వరంగల్ నగర పరిధిలోని ములుగు రోడ్ ప్రాంత సమీపంలో ఉన్న యమహా షోరూమ్ ఎదుట ఒక గుర్తుతెలియని పురుషుడు మృతి చెంది ఉన్నట్టు 7 2 2026 ఉదయం 8 00 గంటల సమయంలో సమాచారం అందిందని మట్టెవాడ సబ్ ఇన్స్పెక్టర్ సబ్బాని శివకుమార్ తెలిపారు డయల్ 100ద్వారా వచ్చిన సమాచారం పై బ్లూకోట్ విధుల్లో ఉన్న పీసీ టి కళ్యాణ్ కుమార్ 2468 సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి, లైట్ బ్లూ హాఫ్ షర్ట్ సిమెంట్ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించి భద్రపరచడం జరిగింది ప్రాథమికంగా ఆకలి లేదా ఆరోగ్య సంబంధిత కారణాల వల్ల మృతి జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. మరణించిన వ్యక్తికి పోస్టుమార్టం నిర్వహించనున్నారని ఎస్సై ఓ ప్రకటనలో తెలిపారు.



### ఎన్నికల ప్రచారంలో
## మంత్రి పొంగులేటి

**మంత్రికి ఘన స్వాగతం పలికిన డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

**వరంగల్ మహా;**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వర్ధన్నపేట మున్సిపాలిటీ లో స్థానిక ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్' లో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కు వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్‌గా నియమితులైన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసి అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వర్ధన్నపేట ను ఓ మోడల్ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని, త్వరలోనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులందరికీ అందజేస్తున్నామని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ కూడా ఉన్నారు.



## అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించండి

**కార్పొరేటర్ గందె కల్పన నవీన్**

**వరంగల్ మహా;**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి బలపరిచిన 5వ వార్డు, 2 వార్డు లో బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వరంగల్ 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గందె కల్పన నవీన్ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థులను బలపరచాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు ప్రచారంలో కేంద్ర ప్రభుత్వ పథకాలకైనా ఉచిత రేషన్ బియ్యం, రైతుల కోసం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ఆయుష్మాన్ భారత్, స్వచ్ భారత్, కళ్యాణ యోజన, ముద్ర యోజన, తదితర పథకాల పై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీ మేయర్ టి రాజేశ్వరరావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, మల్లాడి తిరుపతిరెడ్డి కేశవరెడ్డి మంజులా రెడ్డి వరంగల్ జిల్లా రజక సెల్ కన్వీనర్ కొత్తపెల్లి రాజేష్ కిరణ్ రాము శివ తో పాటు వార్డు బిజెపి నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# ఆధునిక హంగులతో చర్లపల్లి జైలు

**ప్రశంసల జల్లు కురిపించిన రాజస్థాన్ అడిషనల్ డీజీ రామ్ జీ**



చర్లపల్లి, మహా : చర్లపల్లి సెంట్రల్ జైలు దేశస్థాయిలో ఉత్తమ నిర్వహణకు నిలువెత్తు నిదర్శనంగా మారుతోందని రాజస్థాన్ రాష్ట్ర జైళ్ల శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ రామ్ జీ అభిప్రాయపడ్డారు. ఆయన శనివారం చర్లపల్లి సెంట్రల్ జైలును సందర్శించి అక్కడ అమలవుతున్న భద్రతా, పరిపాలనా మరియు ఖైదీల సంక్షేమ కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జైలు మొత్తం పరిశుభ్రత, క్రమశిక్షణ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తనను ఎంతో ఆకట్టుకున్నాయని రామ్ జీ తెలిపారు. ఖైదీల పట్ల మానవీయ దృక్పథంతో పాటు కఠిన భద్రతను సమన్వయం చేస్తూ జైలును సమర్థంగా నిర్వహిస్తున్న తీరు అభినందనీయమని పేర్కొన్నారు. రామ్ జీ వెంట జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ శ్రీనివాసరావు, చర్లపల్లి సెంట్రల్ జైలు పర్యవేక్షణ అధికారి ప్రమోద్, జైలు పరిరక్షణ అధికారి భరత్, ఉప పర్యవేక్షణ అధికారులు శశికాంత్, కాళిదాస్, జైలర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సందర్శనలో భాగంగా ఖైదీల నివాస విభాగాలు, భద్రతా గోడలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ కేంద్రం, వంటశాల, వైద్య విభాగాన్ని రామ్ జీ పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ఖైదీల వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన రామ్ జీ, అక్కడ సాగు చేస్తున్న పంటలు, ఖైదీల పనితీరును ఆసక్తిగా పరిశీలించారు. ఖైదీలకు వ్యవసాయంతో పాటు ఉపాధి నైపుణ్యాలు నేర్పించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. ఇది పునరావాసానికి దోహదపడే ఉత్తమ విధానమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డీఐజీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఖైదీలు శిక్ష పూర్తయ్యాక సమాజంలో గౌరవంగా జీవించేందుకు అవసరమైన నైపుణ్యాలు అందించడమే లక్ష్యంగా జైలు శాఖ పని చేస్తోందని వివరించారు. అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో చర్లపల్లి సెంట్రల్ జైలు ఉత్తమ ఫలితాలు సాధిస్తోందని తెలిపారు. చివరగా రామ్ జీ మాట్లాడుతూ, చర్లపల్లి సెంట్రల్ జైలు అనుసరిస్తున్న విధానాలు ఇతర రాష్ట్రాల జైళ్లకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఇక్కడి మంచి పద్ధతులను రాజస్థాన్‌లోనూ అమలు చేసే దిశగా అధ్యయనం చేస్తామని స్పష్టం చేశారు.

## ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ విస్తరణలో కృషి సఖీలే కీలకం



**హుజూర్ నగర్ మహా** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) గడ్డిపల్లి మరియు జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో, నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ ప్రాజెక్టు కింద కృషి సఖీలకు నిర్వహించిన ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం ఐదవ రోజు ముగింపు విజయవంతంగా ముగిసిందని కేవీకే గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఎ. కిరణ్ తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట జిల్లా డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఏటీఎం ఏ, డి ఏ ఓ కార్యాలయం, జి. నివేదిత మాట్లాడుతూ, కృషి సఖీలు గ్రామ స్థాయిలో రైతులకు మార్గనిర్దేశం చేస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావడానికి కృషి సఖీల పాత్ర ఎంతో ముఖ్యమని, గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచాలని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి కాలుష్యానికిగురవుతుందని ప్రకృతి వ్యవసాయం ద్వారా భూ ఆరోగ్యంతో పాటు మానవ ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించవచ్చని తెలిపారు.ఐదు రోజుల శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన కృషి సఖీలకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ పొందిన కృషి సఖీలు తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఎ. కిరణ్, డి. ఆదర్శ్, ఎన్. సుగంధి, ఎ. నరేష్ (ప్రోగ్రాం కంప్యూటర్) వ్యవసాయ అధికారులు కే. మల్లారెడ్డి, బి. భువనేశ్వరి మరియు 30 మంది కృషి సఖీలు పాల్గొన్నారు.

### జిల్లా కోర్టు ప్రాంగణంలో
## ప్రథమ చికిత్స కేంద్రం మరియు డిస్పెన్సరీని ఏర్పాటు

**సూర్యాపేట జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ టి. మాధవి దేవి**



**సూర్యాపేట జిల్లా మహా:** సూర్యాపేట జిల్లాలో కోర్టుకు వివిధ కేసుల కోసం హజరయ్యే కక్షిదారులతో పాటు న్యాయవాదుల కొరకు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రం మరియు డిస్పెన్సరీని ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ టి. మాధవి దేవి తెలిపారు. శనివారం సూర్యాపేట కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రం మరియు మెడికల్ డిస్పెన్సరీని జస్టిస్ టి. మాధవి దేవి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ టి. మాధవి దేవి మాట్లాడుతూ జిల్లా కోర్టులో వివిధ కేసులలో హాజరయ్యే కక్షిదారుల తోపాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కొరకు కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో ఒక డ్యూటీ డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉంటారని, అత్యవసర చికిత్సతో పాటు దీనిలో 105 రకాల రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం ఫిజియోథెరపీ డాక్టర్ కూడా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

## మీ ఇంటి ఆడబిడ్డగా వస్తున్న నన్ను ఆశీర్వదించండి..

- **శ్రీరాంనగర్ కాలనీలో ఆలకుంట్ల ఝాన్సీరాణి ఇంటింటి ప్రచారం..**



**నల్గొండ మహా:** నేను మీ ఇంటి ఆడబిడ్డను.. మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే మీ కుటుంబ సభ్యురాలిని డివిజన్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసేందుకు నాకు ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించండి అని కాంగ్రెస్ రెబల్ 18వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఆలకుంట్ల ఝాన్సీ రాణి నాగరత్నం రాజు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం శ్రీరాంనగర్ కాలనీలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కాలనీవాసులు ఆమెకు బ్రహ్మరథం పట్టారు.ప్రచారంలో భాగంగా గడపగడపకూ వెళ్లిన ఝాన్సీరాణి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తాను నాయకురాలిగా కాకుండా ప్రజల సేవకురాలిగా ఉండేందుకే మీ ముందుకు వచ్చానని స్పష్టం చేశారు. డివిజన్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని మురికినీటి సమస్య నుంచి మౌలిక వసతుల కల్పన వరకు అన్నింటినీ ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ నెల 11వ తేదీన జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో 'సింహం' గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. తన గెలుపు డివిజన్ అభివృద్ధికి మలుపు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే చిట్యాల మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి..

**మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వీరేశం...**



**చిట్యాల మహా:** అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి సీతక్క ధీమా వ్యక్తం చేశారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమె ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. పట్టణ ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలను ఇప్పటికే అందిస్తున్నామని గుర్తుచేశారు.

## స్వంత నిధులతో వార్డు అభివృద్ధి చేస్తా...

**సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్**



**సంగారెడ్డి :ప్రతినిధి మహా:** హస్తం గుర్తుకి ఓటు వేసి తనని గెలిపిస్తే తన సొంత నిధులతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రేణుక శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటరులకు కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, జగ్గారెడ్డి సహకారంతో వార్డులోని అర్హులైన పేద ప్రజలుకు సంక్షేమ పథకాలు అందిస్తానని వివరించారు. గత బిఆర్ఎస్ పాలన లో అభివృద్ధి కుంటుపడిందని , వార్డులో కనీస అవసరాలు,సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థలను మరిచారని, తప్పుడు వాగ్దానాలకు నమ్మి ఓటేస్తే ఐదేళ్లు నష్టపోతారని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. రేజింతల్ సర్పంచ్ ఆసిరెడ్డి , చింటూ గౌడ్, కోహూరు సత్యనారాయణ గౌడ్ , వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## గెలుపు దిశగా 12వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి

**పులిమామిడి మమతా రాజు**



**సంగారెడ్డి ప్రతినిధి : మహా:**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సదాశివపేట 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పులిమామిడి మమత రాజు ప్రచారం ప్రభంజనంలా సాగుతోంది. శనివారం వార్డులోని పలు బస్తీల్లో ఆమె నిర్వహించిన పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. అడుగడుగునా మహిళలు హారతులు పట్టి, భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని భరోసా ఇవ్వడంతో ఆమె ప్రచారం గెలుపు దిశగా దూసుకుపోతోంది. ఈ సందర్భంగా వార్డు సమగ్ర అభివృద్ధి కోసం పది సూత్రాలతో కూడిన తన ప్రత్యేక ప్రణాళికను ఆమె ఓటర్ల ముందుకు తీసుకువచ్చారు. వార్డు రూపురేఖలు మార్చే లక్ష్యంతో చింతల వసంత పలు కీలక హామీలు ఇచ్చారు.వార్డులో నూతన డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు, వీధుల్లో చెత్తాచెదారం లేకుండా శాశ్వత పారిశుధ్య పరిష్కారం చూపుతామని తెలిపారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కారు గుర్తు అభ్యర్థి నసీరుద్దీన్



**సంగారెడ్డి ప్రతినిధి : మహా :**పట్టణంలోని 4వ వార్డ్ ప్రజలు నన్ను మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే వార్డ్ అభివృద్ధితో పాటు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామని కారు గుర్తు అభ్యర్థి నసిరుద్దీన్ శనివారం ఇంటింటి ప్రచారంలో అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో మూడు కోట్ల అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని. ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన కాంగ్రెస్.బాకీ కార్డులను ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## సదాశివపేట 26 వ వార్డ్ లో బిజెపి ఎన్నికల ప్రచారం.



**సంగారెడ్డి ప్రతినిధి : మహా :**సదాశివపేట లో స్థానిక ఎన్నికల ప్రచారంలో బాగం గా బిజెపి బలపరిచిన 26వ వార్డు అభ్యర్థి దుబుడం మమత సుదానందం ప్రచారం ముమ్మురంగా నిర్వహించారు.శనివారం నాడు స్థానిక శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యకర్తలతో కలిసి ప్రచారం ప్రారంబించారు..ప్రజలనుండి అనూహ్య స్పందన, ఆదరణ లబించింది అని ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి మమత సుధానందం మాట్లాడుతు బిజెపి ప్రభుత్వం మా పై నమ్మకం తో అబ్యర్ధిగా బల పరిచి బరిలో ఉం చి నందుకు బిజెపి పార్టీ అదిస్తానానికి, నాయకులకు దాన్యవాదాలు తెలియ జేసారు. 26 వ వార్డు అభివృద్ధికి అన్నివిధాలా ఏ సమస్యలు ఉన్న కేంద్ర ప్రబుత్వ అండదండలతో, మోడీ నాయకత్వంలో, Mp రఘునందన్ రావు, ఎంఎల్‌సి అంజి రెడ్డి సహాయ సహకారాలతో వార్డు అభివృద్దికి క్రుషి చేస్తానని హామి ఇస్తాన్నా అని అన్నారు. కేంద్ర ప్రబుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి అదే విధంగ మహిళ సాదికారత కోసం అమలు చేస్తున్న పథకాలు, అవలంబిస్తున్న అబివృద్ధి కార్యక్రమలను మరో సారి ఓటర్లకు గుర్తు చేశారు.నన్ను ఆదరించి బారి మెజార్టీ తో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.ప్రచారంలో బాగా సదాశివపేట బిజెపి పార్టీ మాజీ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్, నెమలికొండ హరీష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

### 22వ వార్డు గెలుపు దిశగా ప్రచారంలో
## దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం



**సంగారెడ్డి ప్రతినిధి: మహా:**సదాశివపేట మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం శనివారం ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. స్థానిక ప్రజలకు 10 మేనిఫెస్టో అంశాలను వివరిస్తూ, తమ సొంత ఖర్చులతో ప్రతి ఇంటికి ప్రచారంలో అభివృద్ధి పనులను చేస్తామని హామీ ఇస్తున్నారు.బ్యాట్గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ, తాను చేపట్టిన, చేయబోయే సామాజిక ఉద్యమాల గురించి వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.



### ప్రతి ఒక్కరూ
## శ్రమదానంలో పాల్గొనాలి

**చీపురు పట్టిన బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్**

**హన్మకొండ మహా;**ప్రతి ఒక్కరూ శ్రమదానంలో చురుకుగా పాల్గొని తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత వహించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు.శనివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ యువతి -యువకులతో కలిసి పబ్లిక్ గార్డెన్ పరిసరాలలో శ్రమదానంలో కమిషనర్ స్వయంగా పాల్గొని చీపురు తో పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ, వరంగల్‌ను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. శుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు.



### కాంగ్రెస్ పార్టీతోనే
## అభివృద్ధి సాధ్యం

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**తొర్రూర్ మహా;**తొర్రూరు పట్టణ కేంద్రంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే పట్టణ అభివృద్ధి సాధ్యం అని, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి అన్నారు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అని అందుకే ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, పదో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, పదో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ముద్దసాని సురేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు, టిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే శూన్యమేనని ఎమ్మెల్యే అన్నారు అభివృద్ధి పలాలు ప్రజలకు అందాలంటే కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను చైర్మన్ లను గెలిపించుకోవాలని అన్నారు, ప్రజల ఉత్సాహాన్ని చూసి ఆమె ఆనంద వ్యక్తం చేశారు ఇదే ఉత్సాహంతో గెలుపు దిశగా అడుగులు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీలతో ప్రచార రథాలపై మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



### కాంగ్రెస్ ప్రభుత్వంలో
## అభివృద్ధి శూన్యం

**భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**తొర్రూరు మహా ;** కెసిఆర్ పాలనలోనే మున్సిపాలిటీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం శనివారం తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో లో 2000 బైక్ లతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గులాబీ జెండాలతో మారి మోగించి, యువత కేరింతలతో ఉత్సాహంగా బైక్ పై మాజీ మంత్రి దయాకర్ రావు జెండా పట్టి జై కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పేరు ఎత్తె అర్హత సీఎం రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు.రాష్ట్ర ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా దాక్కున్నాడని ఆరోపించారు. అధికారంలో ఉన్న పార్టీలోకి దూకడమే రేవంత్ రెడ్డి రాజకీయమని విమర్శించారు.420 హామీలు ఇచ్చి ఒక్కటైనా పూర్తిగా అమలు చేయలేదని అన్నారు.100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ మాట తప్పిందని ఆరోపించారు. ఇందిరమ్మ చీరల పేరుతో రూ.450 కోట్ల కుంభకోణం జరిగిందని తొర్రూరులో 280 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పంపిణీ చేయకుండా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తుందన్నారు.ఇళ్ల కోసం పోరాడిన పేదల పై అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రచారానికి వెళ్తే ప్రజలే ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రైతుబంధు, రైతు భరోసా,బోనస్ లు ఎగ్గొట్టారని,గ్యాస్ సిలిండర్ సబ్సిడీతో ప్రజలను మోసం చేశారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. పెన్షన్లు రూ 4000 ఇస్తామని చెప్పి అమలు చేయలేదని మండిపడ్డారు.ఒక్కో వృద్ధుడి పై సుమారు రూ.60,000 బాకీ ఉందని వెల్లడించారు.

# ఆశీర్వదించి గెలిపించండి

**12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గంట కళావతి**



**మహా పరకాల:**పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గంట కళావతి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి ముంగిట బొట్టు పెడుతూ, "అవ్వ ఆశీర్వదించి గెలిపించండి... మీ ఇంటి ఆడబిడ్డగా సేవ చేస్తా" అంటూ ఓటర్లను హృదయపూర్వకంగా అభ్యర్థించారు.12వ వార్డులో గంట కళావతి చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశేష స్పందన లభించింది. "ఎప్పటి నుంచో మమ్మల్ని కలుస్తూ మా సమస్యలను తెలుసుకుంటున్నావు... నీకే మా ఓటు" అంటూ పలువురు ఓటర్లు ఆమెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గంట కళావతి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో ప్రజల ముందుకు వచ్చానని, తనను ఆశీర్వదిస్తే 12వ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మీ ఇంటి బిడ్డగా సేవ చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.



### భువనగిరిలో రమాబాయి
## 128వ జయంతి వేడుకలు

**భువనగిరి మహా:** భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 128వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ రమాబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## టూ వీలర్స్ మెకానిక్ లకు అండగా ఉంటా..

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**కుషాయిగూడ, మహా :** టూ వీలర్ మెకానికులకు అండగా ఉంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హెచ్ఎంఆర్ మూడవ వార్షికోత్సవ వేడుకలను శనివారం చర్లపల్లి సిఐఎ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమంతో పాటుగా సామాజిక స్పృహతో పని చేస్తానన్నారు. ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. టు వీలర్ మెకానిక్ లకు సంబంధించి ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చూపుతానన్నారు. హెచ్ఎంఆర్ భవన నిర్మాణానికి కావలసిన స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే ట్రాఫిక్ పోలీసులతో ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఉన్నతాధికారులతో మాట్లాడి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల మరణించిన మెకానిక్ రవి కుటుంబానికి హెచ్ఎంఆర్ ఆధ్వర్యంలో సమకూర్చిన నాలుగు లక్షల రూపాయలను రవి కుటుంబ సభ్యులకు అందజేశారు. సామాజిక భాధ్యాతతో ఆపదలో ఉన్న తోటి మెకానిక్ కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన హెచ్ఎంఆర్ ప్రతినిధులను ఆయన అభినందించారు.




# పాక్‌కు షాకిచ్చిన అమెరికా..!

దాయాది పాకిస్తాన్.. గత కొన్ని రోజులుగా అమెరికా అండ చూసుకుని తెగ వయ్యారాలు పోయింది. కొన్ని నెలలుగా భారత్-అమెరికాల మధ్య నెలకొన్న అనిశ్చిత కారణంగా పాకిస్తాన్ బిల్డప్‌లు మీద బిల్డప్‌లు ఇచ్చేసింది. ఆ దేశ ఆర్మీ చీఫ్ మునీర్‌తో పాటు ప్రధాని షహబాజ్ షరీఫ్‌లకు ఒకటి రెండు సందర్భాల్లో అమెరికా ఆహ్వానం పలకడంతో వారి వేషాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. తమతో అమెరికా బంధం శాశ్వతమైనది అన్నంతగా ఓవరాక్షన్ చేసింది పాకిస్తాన్. ఈ క్రమంలోనే అమెరికా చెప్పిన ప్రతీ విషయానికి ఊ కొట్టింది పాక్. అయితే పాకిస్తాన్‌ను మింగుడు పడని విషయం తాజాగా చోటు చేసుకుంది. ఒకటి భారత్‌తో అమెరికా డీల్ ఒకటైతే, మరొకటి జమ్మూ-కశ్మీర్ మొత్తం భాగం అనేది ఎప్పటికీ భారత్‌దే అని ప్రపంచానికి తెలిసేలా అమెరికా ట్వీట్ చేసింది. భారత్-అమెరికాల ట్రేడ్ డీల్ కుదిరిన గంటల వ్యవధిలోనే భారత్ మ్యాప్‌ను అమెరికా పోస్ట్ చేసింది. ఇందులో కశ్మీర్‌ను భారత్ మ్యాప్‌లోనే ఉంచి మరీ పోస్ట్ పెట్టింది. యూఎస్ అధికారిక 'X' హ్యాండిల్‌లో భారత్ మ్యాప్ పోస్ట్ పెట్టింది. ఆ మ్యాప్‌లో జమ్మూ & కశ్మీర్, లడఖ్, అలాగే పీఓకే(POK) భారత్‌లో భాగంగా చూపబడింది. ఫలితంగా భారత్ యొక్క మ్యాప్‌ను అమెరికా అంగీకరిస్తుందనే సంకేతాలిచ్చింది. అదే సమయంలో పాకిస్తాన్ చేస్తున్న 'కశ్మీర్‌పై హక్కు' అనే వాదనను తిరస్కరిస్తోందని స్పష్టమైన సందేశం ఇచ్చింది. దాంతో పాకిస్తాన్ గట్టి షాక్ తగిలింది,.

# భయంకరమైన భవిష్యత్తు!

## రానున్నది ఆకలి రాజ్యంమేనా?

వైట్ కాలర్ ఉద్యోగాలకు గడ్డుకాలం మొదలైందా? రానున్నది 'ఆకలి రాజ్యం'మేనా? విజృంభిస్తున్న 'ఏఐ(AI) మహమ్మారి' మానవ ఉద్యోగాలను మింగేస్తోందన్న భయాలు నిజమవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఐటీ దిగ్గజాలను సైతం వణికిస్తున్న 'ఆంత్రోపిక్' సీఈవో డారియో అమోడేయి చేసిన తాజా హెచ్చరికలు ఉద్యోగ మార్కెట్ భవిష్యత్తుపై భయాన్ని రేకెత్తిస్తున్నాయి.

### ఉద్యోగ అవకాశాల్లో తీవ్ర పతనం

అమోడేయి వ్యాఖ్యల తర్వాత విడుదలైన యూఎస్ బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ తాజా గణాంకాలు ఆయన అంచనాలకు అనూహ్యంగా సరిపోలడం ఆందోళనలను మరింత పెంచుతున్నాయి. తాజా లేబర్ డేటా ప్రకారం.. గత డిసెంబర్ ఆఖరు నాటికి అమెరికాలో ఉద్యోగ ఖాళీలు 65.4 లక్షలకు పడిపోయాయి. 2020 సెప్టెంబర్ తర్వాత ఇదే అత్యల్ప స్థాయి కావడం గమనార్హం.

### ఏఐ వల్ల భారీ ఉద్యోగ నష్టం

జనవరి చివరలో అమోడేయి "ది అడోలెసెన్స్ ఆఫ్ టెక్నాలజీ" అనే పేరుతో సుమారు 20,000 పదాల సుదీర్ఘ వ్యాసాన్ని ప్రచురించారు. అందులో ఆయన చేసిన కీలక వ్యాఖ్యలు ఇవీ.."రాబోయే 1-5 సంవత్సరాల్లో ఏఐ వల్ల ఎంట్రీలెవల్ వైట్ కాలర్ ఉద్యోగాల్లో 50 శాతం వరకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. అంతేకాదు, 1-2 సంవత్సరాల్లో మనుషుల కంటే ఎక్కువ సామర్థ్యం గల ఏఐ కూడా సాధ్యమే" 2021లో ఆంత్రోపిక్‌ను సహవ్యవస్థాపకుడిగా స్థాపించిన అమోడేయి, ఏఐ అభివృద్ధి వేగం కారణంగా లేబర్ మార్కెట్‌లో 'అసాధారణ, బాధాకరమైన షాక్' తప్పదని హెచ్చరించారు."ఏఐ పురోగతి వేగం గతంలో వచ్చిన ఇతర సాంకేతిక విప్లవాల కన్నా వేగంగా ఉంది. ఉద్యోగం చేసే విధానం మారడమే కాదు, కొత్త ఉద్యోగాలకు మారాల్సిన అవసరం కూడా ప్రజలకు తీవ్ర సవాల్‌గా మారుతుంది"ఏఐ ఏదో ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయడం కాదు.. 'మానవ కార్మిక శక్తికే ప్రత్యామ్నాయం'గా మారుతోంది' అని ఆయన స్పష్టం చేశారు. న్యాయ శాఖ, ఫైనాన్స్, కన్సల్టింగ్ వంటి రంగాలు కూడా దీని ప్రభావానికి లోనవుతాయని హెచ్చరించారు.తరువాత ఎన్‌బీసీ న్యూస్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలోనూ, ఉద్యోగ మార్కెట్‌పై ఏఐ ప్రభావం తీవ్రంగానే ఉంటుందని ఆయన తన అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు.




### నియామకాలు కనిష్టానికి.. తొలగింపులు గరిష్టానికి..

ఈ వారం విడుదలైన తాజా డేటా, కోవిడ్-19 మహమ్మారి తర్వాత ఉద్యోగ మార్కెట్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సంక్షోభాన్ని సూచిస్తోంది. 2025 డిసెంబర్ చివరి నాటికి ఉద్యోగ ఖాళీలు మళ్లీ 65.4 లక్షలకే పరిమితమయ్యాయి. అదే రోజు విడుదలైన 'ఛాలెంజర్, గ్రే & క్రిస్మస్' నివేదిక ప్రకారం.. జనవరిలో యూఎస్ కంపెనీలు కేవలం 5,306 నియామక ప్రణాళికలను మాత్రమే ప్రకటించారు. 2009 నుంచి డేటా సేకరణ ప్రారంభించిన తర్వాత ఇదే అత్యల్ప సంఖ్య. ఇదిలా ఉండగా, జనవరి 31తో ముగిసిన వారంలో 2.31 లక్షల మంది తాము నిరుద్యోగులుగా ఉన్నట్లు క్లెయిమ్ చేశారు. ఇది గత వారంతో పోలిస్తే 22,000 పెరుగుదల. అమెజాన్, యూపీఎస్ వంటి సంస్థలు ప్రకటించిన భారీ తొలగింపులు ఈ జనవరిని గ్రేట్ రిసెషన్ తర్వాత మళ్లీ అంత చెత్త నెలగా మార్చాయని ఛాలెంజర్ నివేదిక పేర్కొంది.నెలవారీ గణాంకాల ప్రకారం.. జనవరిలో యూఎస్ కంపెనీలు 1,08,435 ఉద్యోగ కోతలను ప్రకటించాయి. ఇది డిసెంబర్‌తో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ కాగా, 2025 జనవరితో పోలిస్తే రెండింతలకుపైగా ఉంది. ఈ తొలగింపుల్లో అమెజాన్, యూపీఎస్ సంస్థల వాటా 40 శాతం. రవాణా, టెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ, రసాయనాలు, ఆర్థిక రంగాల్లో ఈ కోతలు ఎక్కువగా నమోదయ్యాయి.

### ఏఐ పాత్ర ఎంతవరకు?

ఏఐ కారణంగా నేరుగా 7,624 ఉద్యోగ కోతలు జరిగినట్లు నివేదిక పేర్కొంది. అయితే, "తొలగింపులపై ఏఐ ప్రభావం ఎంతవరకు ఉందో ఖచ్చితంగా చెప్పడం కష్టం" అని 'ఛాలెంజర్, గ్రే & క్రిస్మస్' ఛీఫ్ రెవెన్యూ ఆఫీసర్ ఆండీ ఛాలెంజర్ చెప్పారు. అయినా, చాలా సంస్థలు ఏఐ అమలుపై దృష్టి పెడుతున్నాయని, మార్కెట్ కూడా ఏఐని ప్రస్తావించే కంపెనీలను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# ఇళ్లకు ఫుల్ డిమాండ్..

## ఎనిమిది శాతం పెరిగిన రేట్లు

హైదరాబాద్‌లో ఇళ్ల ధరలు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. 2024తో పోలిస్తే.. గత ఏడాది నగరంలో ప్రరాపార్టీల రేట్లు 8 శాతం మేర పెరిగాయని ఓ కన్సల్టెన్సీ నివేదిక వెల్లడించింది.2024లో గ్రేటర్‌లో అపార్ట్‌మెంట్ల ధరలు చ.అ.కు సగటున రూ.7,053గా ఉండగా.. 2025 నాటికి అది రూ.7,644కు వృద్ధి చెందింది.ఇదిలా ఉండగా.. దేశంలోని 8 ప్రధాన నగరాల గణాంకాలు చూస్తే.. 2023తో పోలిస్తే 2024లో ప్రాపర్టీల ధరలు 17 శాతం మేర పెరగగా.. 2024తో పోలిస్తే 2025లో 6 శాతం మాత్రమే వృద్ధి చెందాయి. చదరపు అడుగుల్లో చూస్తే.. గతేడాది 8 నగరాలలో అపార్ట్‌మెంట్ల చ.అ.ధర సగటు రూ.7,874లుగా ఉండగా.. 2023లో రూ.7,451గా ఉంది. ఇక, ధరల పెరుగుదల, స్థిరమైన త్రైమాసిక ఇంక్రిమెంట్లు, నియంత్రిత సరఫరా వంటి కారణాలతో అమ్మకానికి సిద్ధంగా ఉన్న యూనిట్లు(ఇన్వెంటరీ) విక్రయించేందుకే డెవలపర్లు దృష్టిసారించారు. గత ఏడాది కొత్త యూనిట్ల లాంచింగ్స్ క్షీణించగా.. అమ్మకాలు పెరిగాయి.2024లో 3,85,221 యూనిట్లు సప్లై కాగా.. 2025లో 3,61,096 యూనిట్లు సరఫరా అయ్యాయి. 2025లో 8 నగరాలలో 3,86,365 యూనిట్లు, 2024లో 4,36,992 యూనిట్లు అమ్ముడయ్యాయి.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

## మలేషియాలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం



**కౌలాలంపూర్:** రెండు రోజుల పర్యటన నిమిత్తం.. ప్రధాని నరేంద్ర మోదీ మలేసియా రాజధాని కౌలాలంపూర్‌కు చేరుకున్నారు. ఆయనకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. ఇరు దేశాల జెండాలతో చిన్నారులు ప్రధాని మోదీకి అభివాదం చేశారు. అనంతరం, ఎయిర్ పోర్టు నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. భారతీయ సంప్రదాయ నృత్యంతో మోదీకి ప్రవాస భారతీయులు స్వాగతం పలికారు కాగా, భారత్‌మలేషియా మధ్య 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' మరింత పటిష్టం చేయడమే ప్రధాని పర్యటన సాగుతోంది. రక్షణ, భద్రత, ఆర్థిక బంధాల బలోపేతంపై ఇరు దేశాల దృష్టి పెట్టారు. ఈ పర్యటన నేపథ్యంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రక్షణ, భద్రత, ఆర్థిక, ఆవిష్కరణల రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2024లో ఇరు దేశాల మధ్య కుదిరిన 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయి పెంపు తర్వాత ప్రధాని మోదీ ఆ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి. భారతీయ సంతతి ప్రజలు ఇరు దేశాల మధ్య 'సజీవ వారధి'గా నిలుస్తున్నారని, వారి చారిత్రక స్నేహానికి వారే బలమైన స్తంభాలని ప్రధాని మోదీ కొనియాడారు.

## రష్యా సైనిక నిఘా అధికారిపై కాల్పులు

### డెలివరీ బాయ్‌గా వచ్చి దాడి చేసిన దుండగుడు

**మాస్కో:** రష్యాలో కీలక సైనికాధికారులపై వరుసగా దాడులు జరుగుతున్నాయి. ఇందుకు ఉక్రెయిన్ కారణమని రష్యా ఆరోపిస్తోంది. శుక్రవారం రష్యా సైనిక నిఘా సంస్థ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ వ్లాదిమిర్ అలెక్సేయెవ్(64)పై గుర్తు తెలియని దుండగుడు పలురౌండ్లు కాల్పులు జరిపి పరారయ్యాడు. ఈ ఘటనలో అలెక్సేయెవ్ తీవ్రంగా గాయపడ్డారు. అధికారులు ఆయనను ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ఈ కాల్పులు జరగడం కలకలం సృష్టించింది. అలెక్సేయెవ్ ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. ఇంట్లో ఉండగా డెలివరీ బాయ్ రూపంలో వచ్చిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటన వెనుక సూత్రధారులు ఎవరన్నది అధికారులు ఇంకా గుర్తించలేదు. 2011 నుంచి రష్యా మిలటరీ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 'జీఆర్‌యూ'డిప్యూటీ చీఫ్‌గా అలెక్సేయెవ్ సేవలందిస్తున్నారు. సిరియాలో రష్యా సైనిక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నందుకు 'హీరో ఆఫ్ రష్యా'మెడల్ కూడా అందుకున్నారు. ఇదిలా ఉండగా, అమెరికా మధ్యవర్తిత్వంతో అబుదాబీలో రష్యా, ఉక్రెయిన్ మధ్య రెండు రోజులపాటు జరిగిన చర్చలు శుక్రవారమే ముగిశాయి. అదేరోజు రష్యాలో సైనికాధికారిపై కాల్పులు జరగడం చర్చనీయాంశంగా మారింది. ఈ చర్చల్లో అలెక్సేయేవ్ పై అధికారి



అయిన మిలటరీ ఇంటెలిజెన్స్ చీఫ్ అడ్మిరల్ ఇగోర్ కోస్టియుకోవ్ రష్యా తరఫున పాల్గొన్నారు. అలెక్సేయెవ్‌పై కాల్పుల గురించి అధికారులు రష్యా అధినేత పుతిన్‌కు సమాచారం అందించారు. ఈ దాడి గురించి ఉక్రెయిన్ ఇంకా స్పందించలేదు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ మాట్లాడుతూ.. అలెక్సేయెవ్‌పై కాల్పుల ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. శాంతి చర్చలను పక్కదారి పట్టించడానికి ఉక్రెయిన్ ప్రభుత్వం ఉగ్రవాదులను పురిగొలిపి, ఈ దాడికి పాల్పడి ఉండొచ్చని అనుమానం వ్యక్తంచేశారు.

## పాక్‌లో ఆరని చిచ్చు.. బలూచ్ విముక్తి సాధ్యమయ్యేనా?

**బలూచిస్తాన్.. పాక్‌లోని ఈ రాష్ట్రం అపార సహజ సంపదకు నిలయం. అయినా దారిద్ర్యం నీడలో మగ్గుతున్న ఈ గడ్డపై ఇప్పుడు విముక్తి నినాదం ఉవ్వెత్తున ఎగసిపడుతోంది. పాకిస్తాన్ సైనిక ఉక్కుపాదం కింద నలిగిపోతున్న బలూచ్ ప్రజల పోరాటం.. కేవలం భూభాగం కోసమే కాదు, అది వారి అస్తిత్వానికి సంబంధించినది. అంతర్గత కల్లోలాలు, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల మధ్య నలిగిపోతున్న ఈ ప్రాంతానికి నిజంగానే విముక్తి లభిస్తుందా? లేదా ఈ మంట ఇలానే రగులుతుటుందా? ఇదే ఇప్పుడు ప్రపంచం ముందున్న అతిపెద్ద ప్రశ్న.**




### భూభాగంలో 44 శాతం వాటా

పాకిస్తాన్‌లోని మొత్తం భూభాగంలో 44 శాతం వాటా కలిగిన బలూచిస్తాన్ గత కొన్ని దశాబ్దాలుగా తీవ్రమైన అశాంతికి గురవుతోంది. ఈ ప్రాంతంలో వేర్పాటువాద గ్రూపులు స్వయంప్రతిపత్తితో పాటు సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం దాడులను ముమ్మరం చేస్తున్నాయి. అపారమైన సహజ వనరులు ఉన్నప్పటికీ, తమ ప్రాంతం వెనుకబడి ఉందన్న అసంతృప్తి ఇక్కడి ప్రజల్లో బలంగా నాటుకుపోయింది.

### మహిళలు సైతం తిరుగుబాటు

బలూచ్ తిరుగుబాటుదారులు కఠినమైన పర్వత ప్రాంతాలను ఆసరాగా చేసుకుని, ఆధునిక ఆయుధాలతో పాక్ భద్రతా బలగాలకు సవాలు విసురుతున్నారు. ఇటీవలి కాలంలో ఈ పోరాటంలో మహిళలు ఆత్మహుతి దాడులకు సైతం సిద్ధపడటం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ పరిణామం అక్కడి సామాజిక అసంతృప్తి ఎంతగా ఉందో స్పష్టం చేస్తోంది.

### కీలక సరిహద్దులతో ప్రత్యేక గుర్తింపు

సుమారు 3,47,190 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉన్న బలూచిస్తాన్.. విస్తీర్ణంలో భారత్‌లోని ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల ఉమ్మడి వైశాల్యం కంటే పెద్దది. దీనికి పశ్చిమాన ఇరాన్, ఉత్తరాన ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులు ఉన్నాయి. భారత్‌తో నేరుగా సరిహద్దు లేనప్పటికీ, అరేబియా సముద్ర తీరంలోని 770 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం దీనికి అంతర్జాతీయ ప్రాముఖ్యతను తెచ్చిపెట్టింది.

### చైనా ప్రయోజనాలు

బలూచిస్తాన్‌లోని గ్వాదర్ నౌకాశ్రయం అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైనదిగా గుర్తింపు పొందింది. ముఖ్యంగా చైనా చేపట్టిన 'చైనాపాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్'(సీపీఈసీ) ప్రాజెక్టు ఇక్కడి నుంచే సాగుతుంది. ప్రపంచ చమురు సరఫరాలో కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్'కు ఇది సమీపంలో ఉండటంతో, ఈ ప్రాంతంపై పట్టు కోసం చైనా, పాకిస్తాన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

### సామాజిక స్థితిగతులు

సుమారు 1.5 కోట్ల జనాభా కలిగిన ఈ ప్రావిన్స్‌లో 52 శాతం మంది బలూచ్‌లు. 36 శాతం పష్తూన్లు నివసిస్తున్నారు. రాజధాని క్వెట్టా నగరం ఈ ప్రాంతానికి ప్రధాన కేంద్రంగా ఉంది. ఇక్కడ బ్రాహుయి, హజారా వంటి మైనారిటీ వర్గాలు వారు కూడా ఉన్నారు. అయితే స్థానిక వనరులపై తమకు అధికారం లేకపోవడంపై ఇక్కడ నిరంతరం ఘర్షణలు జరుగుతున్నాయి.

### పాలకుల తీవ్ర నిర్లక్ష్యం

బలూచిస్తాన్ సహజ వనరుల గని. ఇక్కడ భారీ స్థాయిలో సహజ వాయువు, బంగారం, రాగి, బొగ్గు నిక్షేపాలు ఉన్నాయి. కానీ ఈ వనరుల ద్వారా వచ్చే ఆదాయం తమ అభివృద్ధికి కాకుండా, పాక్ కేంద్ర ప్రభుత్వానికే చేరుతోందని బలూచ్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆర్థిక దోపిడీయే వేర్పాటువాదానికి ప్రధాన కారణంగా మారుతోంది.

### 'మహా బలూచిస్తాన్' ఆకాంక్ష

వేర్పాటువాద గ్రూపులు కేవలం పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌తోనే ఆగకుండా, పక్కనే ఉన్న ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్‌లోని బలూచ్ ప్రాబల్య ప్రాంతాలను కలిపి 'మహా బలూచిస్థాన్' ఏర్పాటు చేయాలని కలలుగంటున్నాయి. అయితే మూడు దేశాల సరిహద్దులతో ముడిపడి ఉండటం వల్ల ఈ లక్ష్యం అత్యంత సంక్లిష్టంగా, సవాలుతో కూడినదిగా మారింది.

### ఇదే అతిపెద్ద అవరోధం

బలూచ్ నేతలు తమది స్వతంత్ర దేశంగా చెప్పుకుంటున్నప్పటికీ, ఇప్పటి వరకు ప్రపంచంలోని ఏ దేశం కూడా దీనిని గుర్తించలేదు. ఐక్యరాజ్య సమితి వంటి వేదికలపై దౌత్యపరమైన మద్దతు లేకపోవడం దేశ స్వాతంత్ర్య పోరాటానికి పెద్ద అడ్డంకిగా మారింది. చైనా వంటి శక్తులు పాకిస్తాన్‌కు అండగా నిలుస్తున్నంత కాలం, దౌత్యపరమైన గుర్తింపు లభించడం అంత సులభం కాదని విశ్లేషకులు చెబుతున్నారు.

## వీసా ఆంక్షలతో వెనక్కి తగ్గిన ఆఫ్రికా దేశాలు

### యూకేలో అక్రమ వలసదారులుగా ఉన్న తమ పౌరులను తీసుకెళ్లేందుకు అంగీకారం



**లండన్:** వీసాలను నిలిపివేస్తామంటూ యూకే హోం శాఖ చేసిన బెదిరింపులతో ఆఫ్రికాలోని మూడు దేశాలు వెనక్కి తగ్గాయి. యూకేలోకి అక్రమంగా ప్రవేశించిన, ఇతర నేరాలకు పాల్పడిన వారిని వెనక్కి తీసుకెళ్లేందుకు ఈ దేశాలు సమ్మతిని తెలిపాయి. ఈ విషయాన్ని యూకే హోం శాఖ శుక్రవారం తెలిపారు. నమీబియా, అంగోలాలు ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేశాయన్నారు. పౌరులకు కోసం ఫాస్ట్‌ట్రాక్ వీసా ప్రాసెసింగ్ విధానాన్ని రద్దు చేయడంతోపాటు ఆ దేశం నుంచి వచ్చే ప్రముఖులకు ప్రత్యేక వీసా సౌకర్యాలను రద్దు చేస్తామంటూ హెచ్చరించడంతో డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో(డీఆర్‌సీ) తాజా తమ దారికి వచ్చిందని హోం మంత్రి షబానా మహ్మూద్ చెప్పారు. విదేశీ ప్రభుత్వాలు తమ పౌరులను వెనక్కి తీసుకునేందుకు నిరాకరించిన పక్షంలో తగు పర్యావసానాలను ఎదుర్కొనక తప్పదన్నారు. అక్రమ వలసదారులు, ప్రమాదకరమైన నేరగాళ్లను పట్టుకుని, అంగోలా, నమీబియా, డీఆర్‌సీలకు పంపించివేస్తామన్నారు. భారత్, పాకిస్తాన్, నైజీరియా, బంగ్లాదేశ్, సోమాలియా, గబోన్ వంటి దేశాలు ఈ రకమైన ఒప్పందానికి వ్యతిరేకత చూపుతున్నందున, వాటిపైనా వీసా సంబంధిత ఆంక్షలు విధిస్తారంటూ వస్తున్న వార్తలపై ఆమె నేరుగా స్పందించలేదు. యూకేలో 2025 జూలైలో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో 58 వేల మంది అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించివేసింది. తాజాగా, మూడు ఆఫ్రికా దేశాలతో కుదిరిన ఒప్పందం ఫలితంగా మరో 3 వేల మందిని ఆయా దేశాలకు తిప్పిపంపే అవకాశాలున్నాయి.

# యశ్ టాక్సిక్.. భారీ ధరకు తెలుగు రాష్ట్రాల రైట్స్..!



శాండల్‌వుడ్ హీరో యశ్ నటిస్తోన్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ టాక్సిక్. కేజీఎఫ్ 2 తర్వాత రాకింగ్ స్టార్ ఈ మూవీతోనే ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇటీవల టీజర్ రిలీజ్ చేయగా పెద్దఎత్తున విమర్శలొచ్చాయి. ముఖ్యంగా బోల్డ్ సీన్ పెట్టడంపై దర్శకురాలిపై విమర్శలు చేశారు. ఈ చిత్రానికి గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మార్చి 19న థియేటర్లలో సందడి చేయనుంది. అయితే ఈ సినిమా కోసం టాలీవుడ్ సినీ ప్రియులు సైతం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో టాక్సిక్ మూవీ గురించి ఓ వార్త సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇప్పటికే ఈ మూవీ తెలుగు థియేట్రికల్ రైట్స్‌ను భారీ డీల్‌కు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ థియేట్రికల్ పంపిణీ హక్కుల కోసం ఏకంగా రూ. 120 కోట్ల ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు సమాచారం. ఇదే జరిగితే ఓ డబ్బింగ్ చిత్రానికి ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద డీల్‌గా రికార్డ్ సృష్టించనుంది. ఈ మూవీ తెలుగు రాష్ట్రాల డిస్ట్రిబ్యూషన్ హక్కులను ప్రముఖ నిర్మాత దిల్‌రాజుకు చెందిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (SVC) సొంతం చేసుకుంది. దీంతో ఈ సినిమాపై టాలీవుడ్ అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమాకు ఇదొక బిగ్ డీల్ అని టాలీవుడ్‌లో చర్చ మొదలైంది.ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ.. 'యశ్ సినిమా రంగంలో ఒక పవర్‌ఫుల్ స్టార్‌గా ఎదిగారు. కేజీఎఫ్ 2 తర్వాత ప్రపంచవ్యాప్తంగా అతని మార్కెట్ మరింత పెరిగింది. ఈ చిత్రంపై అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. దాదాపు నాలుగేళ్ల నిరీక్షణ తర్వాత వస్తోన్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను అందించడానికి థ్రిల్‌గా ఉన్నాం. భవిష్యత్తులో యశ్‌తో మరిన్ని చిత్రాలకు కలిసి పనిచేస్తాం' అని అన్నారు. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్ స్టర్ మైండ్ క్రియేషన్స్పై వెంకట్ కె.నారాయణ, యష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇంగ్లీష్, కన్నడ భాషల్లో నేరుగా, హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ మూవీలో కియారా అద్వానీ, నయనతార, హూమా ఖురేషి, తారా సుతారియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. కాగా.. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించారు.

# నేను ఏదీ అర్థం చేసుకోలేకున్నా: తమన్నా

అందం ఏ ఒక్కరికీ సొంతం కాదు. అయినా ఎవరి అందం వారికి ముద్దే. అదేవిధంగా అందం అనేది చూసేవారి దృష్టిని బట్టి ఉంటుందంటారు. అలాంటి అందాల్లో తమన్నా అందమే వేరయా అని పేర్కొనవచ్చు. ఈమె ఒక్కో చిత్రంలో ఒక్కో విధంగా తన అందాలను మార్చుకుంటారు. అలా ఏ కోణంలో చూసిన తమన్నా అందంగానే కనిపిస్తారు. అలా తన అందచందాలతో, హావభావాలతో రెండు దశాబ్దాలకు పైగా భారతీయ సినీ ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు.

కాగా ఈ 36 ఏళ్ల భామ ఇప్పటికీ కథానాయకిగా నాటౌట్‌గా నిలబడడం మరో విశేషం. అదేవిధంగా ఐటం సాంగ్స్‌లోనూ యువతను గిలిగింతలు పెట్టడంలో ఈ బ్యూటీది ప్రత్యేక శైలి అనే చెప్పాలి. అలా ఒక్క ఐటమ్ సాంగ్‌కు రూ.6 కోట్లు డిమాండ్ చేస్తున్న నటి తమన్నా. కాగా చిన్న గ్యాప్ తర్వాత ఈ అమ్మడు తాజాగా కోలీవుడ్లో విశాల్‌కు జంటగా సుందర్.సి దర్శకత్వంలో నటించడానికి సిద్ధమవుతున్నారు. ఆ మధ్య ప్రేమ వ్యవహారంలో చిక్కుకొని వార్తల్లో నిలిచారు. విజయ్‌వర్మ అనే బాలీవుడ్ నటుడితో కొద్దిరోజులు చట్టాపట్టాలేసుకొని తిరిగారు. అదీ మూడునాళ్ల ముచ్చటే అయ్యింది. కొంతకాలానికే వీరి మధ్య బ్రేకప్ అయ్యింది.

ఇటీవల ఇకపై ఐటెం సాంగ్స్‌లో నటించనని పేర్కొన్న తమన్నా మళ్లీ ఇప్పుడు ప్రముఖ హీరోల చిత్రాల్లో అలాంటి పాటల్లో నటించడానికి సిద్ధమే అని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. తమన్నా లైఫ్‌లో తను తీసుకున్న నిర్ణయాలనే పలుమార్లు మార్చుకుంటూ వెళ్తుందా అంటూ నెటిజన్లు కామెంట్లు చేశారు. ఇలాంటి ప్రశ్నే ఇటీవల ఒక కార్యక్రమంలో ఎదురైన ప్రశ్నకు తమన్నా ఆసక్తికరమైన బదులు చెప్పారు. తనను తానే అర్థం చేసుకోలేకపోతున్నానని, ఇతరులు ఎలా అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు.





## నా శరీరంపై నెగెటివ్ కామెంట్స్..
# అమ్మతో చెప్పుకుని..

బాలీవుడ్ నటుడు సంజయ్ కపూర్ కుమార్తె షనయా కపూర్ ఇండస్ట్రీలో అడుగుపెట్టినప్పటి నుంచి ట్రోలింగ్ బారిన పడుతూనే ఉంది. తన ఫేస్ కట్ సరిగా లేదని, దవడకు సర్జరీ చేయించుకోవాలని.. ఇలా చాలామంది నానామాటలు అన్నారు. కొన్నిసార్లు ఈ విమర్శల వల్ల బాధపడ్డప్పటికీ వీలైనన్ని సార్లు ఈ కామెంట్స్ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోవడానికే ప్రయత్నిస్తున్నానంటోంది షనయా. జూమ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో షనయా కపూర్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో చాలారకాల కామెంట్లు వస్తుంటాయి. నా పని గురించి కావొచ్చు, లేదంటే నా డ్యాన్స్, యాక్టింగ్ ఎలా ఉందని చెప్తుంటారు. అయితే కొన్నిసార్లు కాస్త కఠినంగా చెప్పినప్పటికీ దాన్ని నేను పాజిటివ్‌గానే తీసుకుంటాను. వాళ్ల అభిప్రాయాలు వింటాను. వాళ్ల విమర్శలు కొంత బాధపెట్టవచ్చేమో కానీ చాలా విషయాలు తెలియజేస్తాయి. వాళ్లు ఏది కోరుకుంటున్నారో తెలుసుకునే కదా ముందడుగు వేయాలి. వాటిని పట్టించుకోకపోతే ఎలా? కానీ, నా లుక్స్ గురించి, ఫేస్ గురించి, శరీర సౌష్ఠవం గురించి కామెంట్స్ చేస్తే మాత్రం లెక్కచేయను. వాటిని లైట్ తీసుకుంటాను. ఈ ట్రోలింగ్ వల్ల కొన్నిసార్లు బాధనిపిస్తుంది. అప్పుడు అమ్మ (నటి మహీప్ కపూర్)తో నా బాధ చెప్పుకుంటాను. ఎందుకంటే తనే నా బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పుకొచ్చింది.

# బ్యాక్ టు బాలీవుడ్?



బ్యాక్ టు బాలీవుడ్ అంటున్నారట హీరోయిన్ ప్రియాంకా చోప్రా. 'వైట్ టైగర్, లవ్ ఎగైన్, హెడ్స్ ఆఫ్ స్టేట్, ది బ్లఫ్, జడ్జ్‌మెంట్ డే 'వంటి వరుస ఇంగ్లీష్ చిత్రాల తర్వాత ఇటీవల తెలుగు మూవీ 'వారణాసి' ఒప్పుకున్నారు ప్రియాంకా చోప్రా. అయితే హిందీ చిత్ర పరిశ్రమలోనూ ఓ సినిమా చేయాలనుకుంటున్నారట. బాలీవుడ్ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీ 'క్రిష్' నుంచి 'క్రిష్ 4' చిత్రం రానుంది. ఈ సినిమాలో హీరోగా నటించడంతో పాటు దర్శకత్వ బాధ్యతలను స్వీకరించనున్నారు హృతిక్ రోషన్. ఈ ఏడాదే ఈ సినిమా షూటింగ్‌ను ఆరంభించాలని అనుకుంటున్నారు. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతోందట. ఇందులో భాగంగానే ప్రియాంకా చోప్రాను సంప్రదించగా, ఆమె ఈ సినిమా చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారని భోగట్టా. 'క్రిష్ 3, క్రిష్ 4' చిత్రాల్లో ప్రియాంకా చోప్రా నటించారు. దీంతో 'క్రిష్ 4'లో కూడా ఆమె నటిస్తే బాగుంటుందని హృతిక్ రోషన్ భావిస్తున్నారట. 'క్రిష్ 4' చిత్రానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇస్తే, 2019లో వచ్చిన 'ది స్కై ఈజ్ పింక్' చిత్రం తర్వాత ప్రియాంకా చోప్రా హిందీలో అంగీకరించే చిత్రం ఇదే అవుతుంది. మరి... 'క్రిష్ 4'తో ప్రియాంక బ్యాక్ టు బాలీవుడ్ అంటారా? లెట్స్ వెయిట్ అండ్ సీ.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com